




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 326, పేజీలు - 08

శనివారం, మే 16, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD








## గన్ వదిలి పెన్ పట్టి

- 40 ఏళ్లయినా చదువుపై చెరగని మక్కువ
- ఇంటర్ పరీక్ష రాసిన దేవ్ జీ

2లో..



## ఏపీ అంటే 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'

- చంద్రబాబు నాయకత్వం, విజన్‌పై రాజ్ నాథ్ సింగ్ ప్రశంసల వర్షం

2లో..



# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

## - సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- తెలంగాణకు 10 ఏళ్లు తానే సీఎం అన్న రేవంత్ రెడ్డి
- 2034లో కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారమని స్పష్టం
- రాహుల్ తర్వాతి స్థానంలో తానే ఉంటానని స్పష్టం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఓ మీడియా సంస్థ నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రాజకీయాలతోపాటు జాతీయ రాజకీయాలపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంచడమే తన టార్గెట్ అని వెల్లడించారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్ల పాటు రాష్ట్రంలో ఉండి అనంతరం తర్వాతి తరానికి అవకాశం ఇస్తానని అప్పుడు జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెడతానని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే తనకు గాంధీ కుటుంబానికి ఉన్న సాన్నిహిత్యాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. 2034లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి తాను వెళ్తానని స్పష్టం చేశారు. అప్పటి వరకు తెలంగాణకు ముఖ్యమంత్రిగా తానే ఉంటానని తేల్చి చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం అగ్రనేత రాహుల్ గాంధీని దేశానికి ప్రధానమంత్రిని చేయడం

2లో..

# బొద్దింకలు, పరాన్నజీవులు

## - నిరుద్యోగుల తీరుపై సీజేఐ ఫైర్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో కొందరు నిరుద్యోగులు సోషల్ మీడియాగా, మీడియాగా, సమాచార హక్కు కార్యకర్తల రూపంలో బొద్దింకలు, పరాన్న జీవులాగ మారిపోయి వ్యవస్థలపై చేస్తున్న దాడులపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్రంగా మండిపడ్డారు. ఓ లాయర్ కు సీనియర్ అడ్వకేట్ హోదా కల్పించే అంశంపై దాఖలైన పిటిషన్ ను విచారిస్తున్న జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీ ధర్మాసనం.. అతని దుష్ప్రవర్తనపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.

సీనియర్ అడ్వకేట్ హోదా కోసం దూకుడుగా ప్రయత్నిస్తున్న పిటిషనర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు మందలించింది. ఫేస్‌బుక్‌లో ఆయన వాడినట్లు ఆరోపణలు ఉన్న భాషతో సహా, ఆయన ప్రవర్తనను కూడా కోర్టు ప్రశ్నించింది. ప్రపంచమంతా సీనియర్ అడ్వకేట్ కావడానికి అర్హులు కావచ్చు, కానీ కనీసం

2లో..

# రాయలసీమలో డిఫెన్స్ విప్లవం

- పుట్టపర్తిలో భారీ డిఫెన్స్, డ్రోన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- దాదాపు రూ. 3,000 కోట్ల విలువైన మూడు ప్రాజెక్టులకు శ్రీకారం
- ఈ ప్రాజెక్టుల ద్వారా 1,900 మందికి పైగా ఉపాధి అవకాశాలు
- శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు
- కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు




అమరావతి (ప్రశ్న న్యూస్) ప్రశాంతతకు, ఆధ్యాత్మికతకు నెలవైన పుట్టపర్తి గడ్డపై దేశ రక్షణ రంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. దేశీయ పరిజ్ఞానంతో ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్లను తయారుచేసే ప్రతిష్ఠాత్మక అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఆమ్కా) ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ ప్రాజెక్టుతో పుట్టపర్తి ఇకపై భక్తికే కాకుండా దేశ భద్రతకు కూడా కీలక చిరునామాగా మారుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

### పుట్టపర్తిలో నూతన అధ్యాయం

పుట్టపర్తి ఇకపై ఆధ్యాత్మిక స్ఫూర్తి నుంచి వ్యూహాత్మక ఆవిష్కరణల కేంద్రంగా మారుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ఆంకా' ప్రాజెక్టు ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామి అవుతుందని ఆయన తెలిపారు. ప్రాథమికంగా రూ. 15,803 కోట్ల

2లో..

# బండి భగీరథ్.. పోక్సో కేసులో హెచ్చరికలు

- బాధితుల వివరాలు బయటపెట్టిన వారిపై కేసులు - పోక్సో బాధితులను వైరల్ చేయొద్దని వెల్లడి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సంచలనం రేపుతున్న బండి భగీరథ్ పోక్సో కేసుకు సంబంధించి పోలీసులు చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసుకు సంబంధించి సోషల్ మీడియాలో రకరకాల ప్రచారం జరుగుతోంది. ఫోటోలు, వీడియోలు, ఆడియోలు, బాధితురాలి వివరాలు వైరల్ చేస్తుండటం పట్ల పోలీసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలిక వివరాలు సోషల్ మీడియాలో పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు. సోషల్ మీడియాలో బాధిత మైనర్ బాలిక ఫోటోలు, వీడియోలు వారి తల్లిదండ్రుల వివరాలను పోస్ట్ చేసిన వారిపై, షేర్ చేస్తున్న వారిని గుర్తించే పనిలో ఇప్పుడు పేట్ బషీరాబాద్ పోలీసులు పడ్డారు. ఈ నేపథ్యంలోనే మేడ్చల్ జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్ పర్సన్ ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలకు దిగారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్- సెక్షన్ 74 (మైనర్ల గుర్తింపును బహిర్గతం చేయడంపై నిషేధం) జువెనైల్ జస్టిస్ యాక్ట్- సెక్షన్ 74 (మైనర్ల గుర్తింపును బహిర్గతం చేయడంపై నిషేధం) వంటి సెక్షన్ల ఆధారంగా కేసులు నమోదు చేసినట్లు పేట్ బషీరాబాద్ పోలీసులు వెల్లడించారు. బాధిత బాలిక, ఆమె కుటుంబ వివరాలను సోషల్ మీడియాలో బయటికి వెల్లడిస్తున్న వారిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి వివరాలను ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్

2లో..



## పోలవరం నిర్వాసితులకు రూ.306 కోట్ల ప్యాకేజీ

- ఇళ్ల తాళాలు అందించిన సీఎం చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని, నిర్వాసితుల సంక్షేమం పట్ల ప్రత్యేక అభిమానంతో ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పుట్టపర్తి పర్యటన ముగించుకుని అమరావతి వచ్చిన ఆయన, శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో పోలవరం

2లో..

# కొడుకు కారణంగా తలవంపులు

- బండి భగీరథ్ పోక్సో కేసుపై స్పందించిన రేవంత్ రెడ్డి
- బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించాలని సూచన
- నిందితుడు తప్పించుకోవడం తప్పు అని వెల్లడి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపుతున్న బండి భగీరథ్ పోక్సో కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ మీడియా సంస్థ నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న రేవంత్ రెడ్డి రాష్ట్ర, జాతీయ రాజకీయాలతోపాటు పలు విషయాలపై స్పందించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ పారిపోవడం తప్పు అని అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఈ విషయంలో నైతిక బాధ్యత తీసుకోవాలని హితవు పలికారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న తన కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాలని సూచించారు. పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తన కుమారుడిని పోలీసులకు అప్పగిస్తే బండి సంజయ్‌పై ఉన్న గౌరవం రాష్ట్రంలో, దేశంలో పెరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎలాంటి కేసులు వచ్చినా ధైర్యంగా

2లో..



# భారత్‌కు బంపర్ ఆఫర్

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటన
- యూఏఈలో ప్రధానికి లభించిన ఘన స్వాగతం
- ఇరు దేశాల మధ్య రక్షణ, ఇంధన ఒప్పందాలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఐదు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అబుదాబి విమానాశ్రయానికి యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ స్వయంగా వచ్చిన మోదీకి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతల మధ్య జరిగిన చర్చలలో రక్షణ సహా కీలక ఒప్పందాలు కుదిరాయి. భారత్‌లో 5 బిలియన్ డాలర్ల (దాదాపు 47 వేల కోట్లు) పెట్టుబడులకు

2లో..



# వాహనదారులకు భారీ షాక్

## - భారీగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** గత కొన్ని రోజులుగా అందరూ అనుకుంటున్నట్లు ఐదురాష్ట్రాల ఎన్నికల అనంతరం ఏ క్షణమైనా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవచ్చు అనే విషయాన్ని చమురు సంస్థలు తేల్చేశాయి. దేశవ్యాప్త వాహనదారులకు ఇవాళ ఉదయం చేదు వార్తతో మొదలైంది. గత నాలుగేళ్లుగా స్థిరంగా ఉంటూ వస్తున్న ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచే సామాన్యుడి నెత్తిన చమురు కంపెనీలు భారీ పిడుగు వేశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదల, మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో

2లో..

# జూన్ 21న నీట్ యూజీ 2026 రీఎగ్జామ్

## - అధికారికంగా వెల్లడించిన ఎన్టీఏ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇటీవల రద్దు చేసిన నీట్ యూజీ 2026 ఎగ్జామ్ ను ఎన్టీఏ రీషెడ్యూల్ చేసింది. ప్రభుత్వం ఆమోదంతో నీట్ యూజీ 2026 ఎగ్జామ్ జూన్ 21, 2026న నిర్వహించనున్నట్లు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్టీఏ) ప్రకటించింది. పరీక్షకు సంబంధించిన అప్‌డేట్‌లు మరియు

2లో..

# భగీరథ్ కేసులో కోర్టు సంచలన ఆదేశాలు

## - మీడియా, సోషల్ మీడియాల్లో బండి సంజయ్ పేరు వాడితే కఠిన చర్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , ఆయన కుమారుడు బండి భగీరథ్‌కు సంబంధించిన వ్యవహారంలో హైదరాబాద్ సివిల్ కోర్టు గ్యాగ్ ఆర్డర్ జారీ చేసింది. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా, కొన్ని మీడియా ఛానెల్స్‌లో బండి సంజయ్ ప్రతిష్టకు భంగం కలిగించేలా సాగుతున్న ప్రచారంపై న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ఈ కేసులో మంత్రి పేరును గానీ, ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఏ విధమైన సమాచారాన్ని గానీ ప్రసారం చేయకూడదని అన్ని మాధ్యమాలను ఆదేశించింది.

### - బ్లాంకెట్ ఇంజంక్షన్ ఆర్డర్

న్యాయస్థానం జారీ చేసిన ఈ ఉత్తర్వు కేవలం ప్రధాన మీడియాకే కాకుండా ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, యూట్యూబ్ వంటి అన్ని సోషల్ మీడియా

2లో..

ప్రజాప్రశ్న



# గన్ వదిలి పెన్ పట్టి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాలం మారింది మార్గమూ మారింది కానీ లక్ష్యం మాత్రం సమాజ హితమే అని చాటిచెబుతున్నారు మాజీ మావోయిస్టు నేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి. ఒకప్పుడు గన్ చేతబట్టి అడవి బాట పట్టిన ఈ మాజీ మావోయిస్టు ఇప్పుడు తన అసంపూర్ణ విద్యను పూర్తి చేసేందుకు పెన్ను పట్టారు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం ఎక్కడైతే తన చదువు ఆగిపోయిందో మళ్లీ అక్కడి నుంచే తన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన దేవ్‌జీ 1982–83 ప్రాంతంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివారు. ఆ సమయంలో విప్లవ భావజాలానికి ఆకర్షితుడై రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో చురుగ్గా పనిచేశారు. ఆ క్రమంలో ఆయనపై పలు కేసులు నమోదు కావడంతో చదువుకు ఆటంకం ఏర్పడింది. ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు రాసినప్పటికీ.. తెలుగు సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు. మిగిలిన అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించినా విప్లవ పోరాటంలో భాగంగా అజ్ఞాతంలోకి వెళ్లడంతో మళ్లీ పరీక్ష రాసే అవకాశం చిక్కలేదు. సుదీర్ఘకాలం ఉద్యమంలో కొనసాగి ఇటీవలే జనజీవన స్రవంతిలోకి వచ్చిన దేవ్‌జీ తన విద్యను పూర్తి చేయాలని గట్టిగా నిశ్చయించుకున్నారు. ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతి పొంది బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్లలోని ఒక ప్రైవేట్ జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ఎగ్జామ్ ప్యాడ్‌తో చేరుకున్నారు. తన కన్నా వయసులో చాలా చిన్నవారైన విద్యార్థులతో కలిసి ఏమాత్రం సంకోచించకుండా తెలుగు పరీక్ష రాశారు. పరీక్ష అనంతరం దేవ్‌జీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉద్యమంలోకి వెళ్లినప్పుడు తన చదువు ఎక్కడ ఆగిందో అక్కడి నుంచే మళ్లీ మొదలు పెట్టాలని అనుకున్నానని చెప్పారు. ఇంటర్ పూర్తి చేసిన తర్వాత లాసెట్ రాసి న్యాయ విద్యను అభ్యసించాలనుకుంటున్నట్లు వెల్లడించారు. న్యాయవాదిగా మారి సమాజంలోని పేదలకు ఉచితంగా న్యాయ సాయం అందించడమే తన తుది లక్ష్యమని అన్నారు. ఒకప్పటి విప్లవ నేత ఇలా విద్యామార్గంలో ప్రజాసేవకు సిద్ధమవ్వడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కాగా, గత ఏడాది కాలంలో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలు చాలా మంది పోలీసుల ఎదుట లొంగిపోయారు. దేవ్ జీ తో పాటు మల్లా రాజిరెడ్డి, ఆశన్న వంటి కీలక నేతలు పలు విడతల్లో పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఆ తర్వాత జన జీవన స్రవంతిలో కలిసిపోయి సాధారణ పౌర జీవితం గడుపుతున్నారు. అందులో భాగంగానే తాజాగా దేవ్ జీ ఆగిపోయిన తన చదువును కొనసాగించేందుకు ఇంటర్ పరీక్షలు రాశారు.

# ఏపీ అంటే 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను దేశ రక్షణ రంగ పటంలో అగ్రస్థానంలో నిలుపుతూ, రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రక అధ్యాయానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అనంతపురం జిల్లా పుట్టపర్తి వేదికగా శుక్రవారం వేల కోట్ల రూపాయల విలువైన నాలుగు కీలక రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఏపీ సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా, యావత్ భారత రక్షణ రంగ స్వావలంబన ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విజన్‌పై ప్రశంసల జల్లు

ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, పాలనా సామర్థ్యంపై ప్రశంసల వర్షం కురిపించారు. "నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎందరో నాయకులను చూశాను. కానీ, టెక్నాలజీ పట్ల చంద్రబాబుకు ఉన్న పట్టు, అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత, భవిష్యత్తును అంచనా వేయగల ఆయన దూరదృష్టి చాలా అరుదుగా కనిపిస్తుంది. ఆయన ఆలోచనలు ఎప్పుడూ చిన్నవిగా ఉండవు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి కేవలం భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయ వేదికలపైనా ప్రశంసలు దక్కాయి" అని కొనియాడారు. గూగుల్ వంటి బహుళజాతి సంస్థ తన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీని ఎంచుకోవడమే చంద్రబాబు సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. "చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు, 'అడ్వాన్స్‌డ్ ప్రదేశ్'గా ఎదుగుతుందన్న పూర్తి విశ్వాసం నాకుంది" అని రాజ్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు.

## వేల కోట్ల పెట్టుబడులతో కీలక ప్రాజెక్టులు

పుట్టపర్తిలో ప్రారంభమైన ప్రాజెక్టుల వివరాలను రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు భారత సైన్యం, వాయుసేన, నౌకాదళం.. ఇలా త్రివిధ దళాల సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని వివరించారు. 1.అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ కేంద్రం: ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో, రూ.15,000 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఐదో తరం యుద్ధ విమానం 'అమ్కా' ప్రాజెక్టులో భాగంగా రూ.2,000 కోట్లతో కోర్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రాన్ని పుట్టపర్తిలో ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి అత్యాధునిక సదుపాయం ప్రపంచంలోనే అతి కొద్ది ప్రదేశాల్లో ఉందని, ఇకపై ఆ జాబితాలో పుట్టపర్తి పేరు చేరనుందని అన్నారు. 2.భారత్ డైనమిక్స్ లిమిటెడ్ యూనిట్: రూ.480 కోట్లతో బీడీఎల్ ఏర్పాటు చేయనున్న ఈ కేంద్రంలో అత్యాధునిక అండర్‌వాటర్ సిస్టమ్స్, అటానమస్ అండర్‌వాటర్ వెహికల్స్, నెక్ట్స్ జనరేషన్ టార్పెడోలు తయారు చేస్తారు. ఇది మన నౌకాదళ సామర్థ్యాన్ని, బ్లూ ఎకానమీని బలోపేతం చేస్తుంది. 3.భారత్ ఫోర్జ్ (ఆగ్నేయ) యూనిట్: భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ అయిన ఆగ్నేయ ఎనర్జిటిక్స్, రూ.1,500 కోట్ల పెట్టుబడితో అధునాతన ఆయుధాల తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతోంది. 4. హెచ్ ఎఫ్ సీఎల్ ఫ్యూజ్ ప్లాంట్: రూ.1,294 కోట్ల పెట్టుబడితో హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ ఆర్టిలరీ షెల్స్, బాంబులకు అవసరమైన ఎలక్ట్రికల్ ఫ్యూజ్‌ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటితో పాటు, 8 డ్రోన్ కంపెనీలు కలిసి కర్నూలులో ఒక 'డ్రోన్ సిటీ'ని ఏర్పాటు చేస్తున్నాయని, భవిష్యత్తులో ఈ ప్రాంతం ప్రపంచ డ్రోన్ హబ్‌గా మారుతుందని రాజ్ నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా పయనం

గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రక్షణ రంగం స్వరూపం పూర్తిగా మారిపోయిందని రాజ్ నాథ్ అన్నారు. "2014లో మన దేశీయ రక్షణ ఉత్పత్తి కేవలం రూ.46,000 కోట్లు. నేడు అది రికార్డు స్థాయిలో రూ.1.54 లక్షల కోట్లకు చేరింది, త్వరలోనే రూ.1.75 లక్షల కోట్లను దాటుతుంది. ఒకప్పుడు రూ.600 కోట్ల లోపు ఉన్న మన రక్షణ ఎగుమతులు, నేడు సుమారు రూ.40,000 కోట్లకు చేరుకున్నాయి. ఇది మన స్వావలంబన ప్రయాణానికి నిదర్శనం" అని ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టులు కేవలం రక్షణ రంగానికే పరిమితం కాకుండా, లక్షలాది ఉద్యోగాలు సృష్టించి, ఒక సంపూర్ణ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసి, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. బెంగళూరుకు సమీపంలో ఉన్న ఈ ప్రాంతాన్ని కర్ణాటకతో కలిసి ఒక భారీ 'మిలిటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్'గా తీర్చిదిద్దే ప్రణాళికపై ఆలోచించాలని ఆయన చంద్రబాబుకు సూచించారు. దేశ నిర్మాణం అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమని, ఈ చారిత్రక కార్యక్రమానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన బృందానికి, రాష్ట్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

తన లక్ష్యమని వెల్లడించారు. ఇక తాను జాతీయ రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ తర్వాతి స్థానంలో తాను ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారాన్ని కట్టబెట్టడమే రాహుల్ గాంధీ లక్ష్యమని కానీ ఆయనకు ప్రధానమంత్రి కావాలనే కోరిక లేదని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ పదవికి పోటీ పడాలని తానే వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో ఒప్పించినట్లు చెప్పుకొచ్చారు. ఇక దేశంపై గాంధీ కుటుంబానికి విశ్వాసం ఉందని పేర్కొన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాల వద్ద తనకు అతి తక్కువ సమయంలోనే మంచి పేరు వచ్చిందని వెల్లడించారు. గతంలో తాను టీడీపీలో 10 ఏళ్ల పాటు పనిచేశానని అయితే పార్టీని వీడిన సమయంలో కూడా స్వయంగా చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లి తన పరిస్థితి గురించి అర్థమయ్యేలా వివరించినట్లు చెప్పారు. ఇప్పటికి తనను చంద్రబాబు గౌరవిస్తారని తెలిపారు. పార్టీకి గుడ్‌బై చెప్పినప్పటికీ నేతల మధ్య మంచి సంబంధాలు ఉండటం అత్యంత అరుదు అని చెప్పారు. ఇక ప్రస్తుతం ప్రజలు స్విగ్గీ పాలిటిక్స్ కోరుకుంటున్నారని చెప్పిన రేవంత్ రెడ్డి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థి అని తేల్చి చెప్పారు. ముందు రాహుల్ గాంధీని పీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తర్వాత ఇండియా కూటమిని కూడా ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరఫున ఒక పాలసీ డాక్యుమెంట్‌ను తీసుకువచ్చి సరైన తీర్పు ఇవ్వాలని దేశ ప్రజలను కోరనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. 2034 వరకు తాను తెలంగాణ రాష్ట్రంలోనే ఉండి ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. 10 శాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని తేల్చి చెప్పారు. అదే సమయంలో 2034 వరకు తానే తెలంగాణకు సీఎం అని కుండబద్ధలు కొట్టారు.

# కొడుకు కారణంగా తలవంపులు

ఎదుర్కోవాలని సూచించారు. ఇలా కేసుల నుంచి పారిపోతే ఎదురైన సమస్యలకు పరిష్కారం లభించదని స్పష్టం చేశారు. కింది స్థాయి నుంచి కష్టపడి బండి సంజయ్ ఈ స్థాయికి వచ్చారని తెలిపిన రేవంత్ రెడ్డి తన కుమారుడు బండి భగీరథ్ కారణంగా ప్రస్తుతం ఆయనకు తలవంపులు ఎదురయ్యాయని తెలిపారు. ఈ కేసులో బండి భగీరథ్‌ది తప్పు అయినా, ఒప్పు అయినా బండి సంజయ్ నిలబడి సమాధానం చెప్పాలని సూచించారు. బండి సంజయ్ వెంటనే తన కుమారుడిని పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని రేవంత్ రెడ్డి హితవు పలికారు. బండి భగీరథ్ పోక్సో కేసులో తప్పు ఎవరిది అనే విషయాన్ని దర్యాప్తు అధికారులు తేలుస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బొద్దింకలు, పరాన్నజీవులు

మీకు మాత్రం ఆ అర్హత లేదని తేల్చిచెప్పేసింది. ఒకవేళ ఢిల్లీ హైకోర్టు పిటిషనర్‌కు సీనియర్ అడ్వకేట్ హోదాను మంజూరు చేస్తే, ఆయన వృత్తిపరమైన ప్రవర్తనను దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు దానిని రద్దు చేస్తుందని హెచ్చరించారు. సదరు న్యాయవాది సోషల్ మీడియా ప్రవర్తనను ప్రస్తావిస్తూ సీజేఐ సూర్యకాంత్ వ్యవస్థపై దాడి చేసే పరాన్నజీవులు ఇప్పటికే సమాజంలో ఉన్నారు, మీరు వారితో చేతులు కలపాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. బొద్దింకల వంటి యువకులు ఉన్నారు, వారికి ఎలాంటి ఉపాధి లభించదు లేదా వృత్తిలో స్థానం ఉండదు. వారిలో కొందరు మీడియాగా, కొందరు సోషల్ మీడియా కార్యకర్తలుగా, ఆర్టీఐ కార్యకర్తలుగా, ఇతర కార్యకర్తలుగా మారి అందరిపై దాడి చేయడం ప్రారంభిస్తారన్నారు. సీనియర్ అడ్వకేట్ హోదా అనేది ఒక న్యాయవాదికి ఇచ్చే గుర్తింపు మాత్రమేనని, అది దూకుడుగా వెంబడించాల్సిన విషయం కాదని ధర్మాసనం పేర్కొంది. చివరికి పిటిషనర్ తన పిటిషన్ వెనక్కి తీసుకున్నారు.

# బండి భగీరథ్.. పోక్సో కేసులో హెచ్చరికలు

ఖాతాల్లో షేర్ చేస్తున్న వారి ఐడీలు, సంబంధిత యూఆర్ఎల్‌ల ద్వారా ఆయా అకౌంట్లను మెయింటైన్ చేస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు వాటి వివరాలను సంబంధిత అధికారులకు పంపించినట్లు పోలీసులు తెలిపారు. పోక్సో వంటి కఠినమైన కేసుల్లో బాధితులైన పిల్లలు లేదా వారి కుటుంబ సభ్యుల ఫోటోలు, వీడియోలు, వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి వెల్లడించకూడదని పోలీసులు పేర్కొన్నారు. ఇలా వారి వివరాలను బయటికి చెప్పడం అత్యంత తీవ్రమైన చట్టపరమైన నేరమని హెచ్చరించారు. అలా చేయడం వల్ల బాధితులు, వారి కుటుంబాలకు జీవితాంతం తీరని మానసిక వేదన, అవమానాలను మిగిల్చిన వారు అవుతారని తెలిపారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా యూజర్లకు సైబరాబాద్ పోలీసులు కీలక విజ్ఞప్తి చేశారు. బాధితురాలి గుర్తింపు, ఇతర ఎలాంటి సమాచారాన్ని గానీ ఫోటోలు, వీడియోలను షేర్ చేయవద్దని సూచించారు. ఈ హెచ్చరికలను దాటి ఎవరైనా అలా షేర్ చేస్తే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.

# రాయలసీమలో డిఫెన్స్ విప్లవం

వ్యయంతో 650 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా తొలిదశలో 7,500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. స్వదేశీ సాంకేతికతతో అత్యాధునిక యుద్ధ విమానాలను తయారు చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## జెట్ స్పీడ్‌తో అనుమతులు

ఈ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేసిన వేగాన్ని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనమని అన్నారు. "ఈ ఏడాది 9వ తేదీన రక్షణ శాఖలో చర్చలు మొదలైతే, 20న ప్రతిపాదనలు అడిగారు. 24న మేం పంపాం, 28న కేంద్రం అంగీకరించింది. 29న అధికారులు స్థలాన్ని పరిశీలించి, 30న రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. ఈరోజు శంకుస్థాపన చేసుకున్నాం. జెట్ స్పీడ్‌తో ఫైటర్ జెట్ ప్రాజెక్టును సాధించాం" అని చంద్రబాబు వివరించారు. ఈ ప్రాజెక్టు మంజూరులో కీలక పాత్ర పోషించిన ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీకి రక్షణ కవచం

'ఆమ్కా' ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న ఇతర రక్షణ, అనుబంధ పరిశ్రమల గురించి కూడా సీఎం ప్రస్తావించారు. మడకశిరలో భారత్ ఫోర్జ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, దోనకొండలో బీడీఎల్ సంస్థలు రూ.2,959 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాయని, దీనివల్ల 4–5 వేల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీ ద్వారా దేశంలోనే ఆధునిక డ్రోన్ ఎకోసిస్టమ్‌కు శ్రీకారం చుట్టామని, రూ.686 కోట్ల పెట్టుబడులతో 8 సంస్థలు వస్తున్నాయని, తద్వారా 2,500 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. శ్రీహరికోట నుంచి అంతరిక్ష శక్తి, నాగాయలంక నుంచి క్షిపణి శక్తి, విశాఖ నుంచి నౌకాదళ శక్తి, ఇప్పుడు పుట్టపర్తి నుంచి వైమానిక శక్తితో ఆంధ్రప్రదేశ్ దేశానికి రక్షణ కవచంగా నిలుస్తోందని చంద్రబాబు అన్నారు.

## రత్నాల సీమగా రాయలసీమ

గతంలో కరవు సీమగా, రాళ్ల సీమగా పిలవబడిన రాయలసీమ రూపురేఖలు మారుస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. "ఒకప్పుడు శ్రీకృష్ణదేవరాయల కాలంలో వీధుల్లో రత్నాలు రాశులుగా పోసి అమ్మిన ఈ గడ్డను మళ్లీ రత్నాల సీమగా మార్చే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంది" అని ఆయన అన్నారు. పెనుకొండలో కియా పరిశ్రమ విజయాన్ని ఉదాహరణగా చూపుతూ, కరువు సీమలో తయారైన కార్లు నేడు 80 దేశాల్లో తిరుగుతున్నాయని గుర్తుచేశారు. కడప స్టీల్ ప్లాంట్‌ను 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా జొన్నగిరిలో గోల్డ్ ఫీల్డ్స్ ద్వారా త్వరలో బంగారం ఉత్పత్తి ప్రారంభమవుతుందని, రాయలసీమకు రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి పరిశ్రమలను కూడా తీసుకువస్తామని చెప్పారు.

## నీటిపారుదల, పరిశ్రమలతో దశ మార్పు

రాయలసీమ అభివృద్ధికి నీటిపారుదల ప్రాజెక్టులే పునాది అని చంద్రబాబు పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైన హంద్రీనీవా, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందిస్తామని హామీ ఇచ్చారు. గొల్లపల్లి రిజర్వాయర్ వల్లే కియా మోటార్స్ రాగలిగిందని గుర్తుచేశారు. సమర్థవంతమైన నీటి నిర్వహణతో నేడు మే నెలలో కూడా పుట్టపర్తి చెరువు నిండుగా ఉందని, ఇది సుపరిపాలనకు నిదర్శనమని అన్నారు. ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకుంటూ స్టీల్, సిమెంట్ పరిశ్రమలను, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ప్రోత్సహించి సీమ దశ మారుస్తామని భరోసా ఇచ్చారు.

## రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యం

గత ఐదేళ్ల విధ్వంసకర పాలనతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలను తరిమేసి, క్రిమినల్ రాజకీయాలు చేశారని విమర్శించారు. ఈ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్ర పునర్నిర్మాణానికి హామీ ఇచ్చామని గుర్తుచేశారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రానికి మళ్లీ బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తామని చెప్పారు. తమ ప్రభుత్వం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిందని, వీటి ద్వారా 24 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని ప్రకటించారు. రాష్ట్ర యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇక్కడే అవకాశాలు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## పొదుపు ఉద్యమానికి పిలుపు

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల (ఇరాన్–అమెరికా యుద్ధం) నేపథ్యంలో దేశ ఆర్థిక భద్రత కూడా ముఖ్యమని చంద్రబాబు అన్నారు. పెరుగుతున్న క్రూడ్ ఆయిల్ ధరలు, దిగుమతుల భారాన్ని తగ్గించేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన ఏడు సూత్రాల పొదుపు మంత్రాన్ని పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వర్క్ ఫ్రమ్ హోమ్, బంగారం కొనుగోళ్ల తగ్గింపు, ప్రజా రవాణా వినియోగం, వంట నూనెల వాడకం తగ్గింపు, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహం వంటివి పాటించి దేశానికి అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కూడా కాన్వాయ్‌లను తగ్గించడం వంటి చర్యలు చేపట్టిందని, ఈ పొదుపు ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోలవరం నిర్వాసితులకు రూ.306 కోట్ల ప్యాకేజీ

నిర్వాసితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు నాలుగో విడతగా రూ.306.61 కోట్ల పరిహారం, పునరావాస (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీని అందించారు. పలువురు లబ్ధిదారులకు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్ల తాళాలను అందజేశారు. సర్ ఆర్థర్ కాటన్ జయంతి రోజున నిర్వాసితులకు పరిహారం అందించడం సంతోషంగా ఉందని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల్లో 29,936 మంది నిర్వాసితులకు సుమారు రూ.2,250 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. "ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులు నష్టపోకూడదనేదే నా ఆలోచన. అందుకే ప్రత్యేకంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేశాం. 2027లో జరిగే పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్లే పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందని, డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని ఆయన విమర్శించారు. "గత పాలకులు కాంట్రాక్టర్లను మార్చి, అధికారులను మార్చి ప్రాజెక్టును నాశనం చేశారు. మేం మళ్లీ ప్రాజెక్టును గాడిలో పెట్టాం. నిర్వాసితుల్లో ఒక్కరికి కూడా అన్యాయం జరగనివ్వను" అని భరోసా ఇచ్చారు. టెక్నాలజీని ఉపయోగించి గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ ఆదాయం పెంచుతామని, రంపచోడవరం, పోలవరం నియోజకవర్గాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాట్లాడిన నిర్వాసితులు, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే తమ సమస్యల పరిష్కారంపై నమ్మకం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పరిహారంపై ఆశలు వదులుకున్నామని, వరదల సమయంలో కనీస సహాయం కూడా అందలేదని వారు ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే తమకు మంచి రోజులు వచ్చాయని, పండుగల సందర్భంగా సైతం పరిహారం అందిస్తుండటం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మిరియాల శిరీషా దేవి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత్‌కు బంపర్ ఆఫర్

యూఏఈ ముందుకొచ్చింది. ఈ పర్యటన ఆరంభం నుంచే స్పష్టమైన వ్యూహాత్మక ధోరణిని మోదీ ప్రదర్శించారు. ఇటీవల యూఏఈపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. యూఏఈ నాయకత్వానికి, ప్రజలకు సంఘీభావం తెలిపారు. హార్మూజ్ జలసంధిలో సురక్షిత నౌకాయానానికి భారత్ సహకారం ఉంటుందని మోదీ స్పష్టం చేశారు. ప్రాంతీయ స్థిరత్వానికి, శాంతికి, ప్రపంచ ఇంధన, ఆహార భద్రతకు ఇది అత్యంత కీలకమని ఆయన అభివర్ణించారు. మోదీ చర్చల ఎజెండాలో ఇంధన భద్రతకే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. పెట్రోలియం నిల్వలపై వ్యూహాత్మక సహకార ఒప్పందం, వ్యూహాత్మక గ్యాస్ నిల్వల ఏర్పాటుకు ఇరు దేశాలు అంగీకరించాయి. భవిష్యత్తులో సమగ్ర ఇంధన భాగస్వామ్యం కోసం కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఐదు బిలియన్ డాలర్ల పెట్టుబడుల్లో ఎమిరేట్స్ ఎన్బీడీ భారత్‌లోని ఆర్బీఎల్ బ్యాంకులో 3 బిలియన్ డాలర్లు, భారత్‌లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఒక బిలియన్ డాలర్లు, సమ్మాన్ క్యాపిటల్‌లో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్య ఒప్పందంపై కూడా సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రక్షణ పారిశ్రామిక సహకారాన్ని మరింతగా పెంపొందించుకోనున్నారు. ఆవిష్కరణలు, అధునాతన సాంకేతికతపై సహకారం, శిక్షణ, సంయుక్త విన్యాసాలు, సముద్ర భద్రత, సైబర్ సెక్యూరిటీ, సురక్షిత కమ్యూనికేషన్లు, సమాచార మార్పిడి బలోపేతం కానుంది. అలాగే, సీడాక్, యూఏఈకి చెందిన జీ–42 భాగస్వామ్యంతో 8 ఎక్సాఫ్లాప్ సూపర్ కంప్యూట్ క్లస్టర్ ఏర్పాటు, కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, దుబాయ్‌కు చెందిన డ్రైడాక్స్ వరల్డ్‌తో రెండు అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ప్రధాని మోదీ నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ, యూఏఈ దేశాల పర్యటన మే 20తో ముగియనుంది. శుక్రవారం అబుదాబి పర్యటన ముగించుకుని, మోదీ ఐరోపాకు బయలుదేరారు.

భగీరథ్ కేసులో కోర్టు సంచలన ఆదేశాలు

ప్లాట్‌ఫారమ్‌లకు వర్తిస్తుంది. బండి సంజయ్ కుమారుడికి సంబంధించిన కేసు సాకుతో మంత్రిని వ్యక్తిగతంగా దూషించడం, అసభ్యకరమైన పోస్టులు పెట్టడం లేదా అభ్యంతరకర కంటెంట్‌ను సర్క్యులేట్ చేయడం వంటివి తక్షణమే నిలిపివేయాలని కోర్టు స్పష్టం చేసింది.

## తక్షణమే కంటెంట్ తొలగించాలని ఆదేశం

కేవలం భవిష్యత్తు ప్రసారాలనే కాకుండా, ఇప్పటికే వివిధ డిజిటల్ మాధ్యమాల్లో ఉన్న ఆధారాలు లేని ఆరోపణలు చేసే కంటెంట్‌ను కూడా వెంటనే తొలగించాలని కోర్టు ఆదేశించింది. మీడియా ట్రయల్స్, సంచలనాత్మక వార్తల వల్ల న్యాయ ప్రక్రియకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ఈ బ్లాంకెట్ ఇంజంక్షన్ ఇచ్చినట్లు న్యాయస్థానం పేర్కొంది. ఒక వ్యక్తి ప్రైవసీ, గౌరవాన్ని కాపాడటం న్యాయ వ్యవస్థ బాధ్యతని ఈ సందర్భంగా కోర్టు గుర్తు చేసింది. కోర్టు ఆర్డర్‌లో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే బండి భగీరథ్ కేసుకు సంబంధించి ఏ రూపంలోనూ బండి సంజయ్ కుమార్ పేరును ప్రస్తావించకూడదని న్యాయమూర్తి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ ఉత్తర్వులను ఎవరైనా బేఖాతరు చేసినా, ఉల్లంఘించినా వారిపై కోర్టు ధిక్కారం కింద కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. న్యాయ వ్యవస్థను , ఒక ప్రజా ప్రతినిధి గౌరవాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదని కోర్టు అభిప్రాయపడింది.

## ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుత ప్రచారం

రాజకీయ కక్ష సాధింపులు లేదా వ్యక్తిగత ద్వేషంతో మీడియాను, సోషల్ మీడియాను వాడుకోవడం సరైనది కాదని ఈ తీర్పు ద్వారా స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఒకరి కుటుంబ సభ్యుల విషయాలను రాజకీయం చేస్తూ, తప్పుడు ప్రచారం చేసే వెబ్ ఛానెల్స్ సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లకు ఈ ఆర్డర్ ఒక గట్టి హెచ్చరికగా చెబుతున్నారు.

# జూన్ 21న నీట్ యూజీ 2026 రీఎగ్జామ్

సమాచారం కోసం అభ్యర్థులు, తల్లిదండ్రులు ఎన్టీఏ అధికారిక కమ్యూనికేషన్ ఛానెల్‌లను చూడాలని సూచించింది. నేటి ఉదయం న్యూఢిల్లీలోని 19 తీన్ మూర్తి మార్గ్‌లో కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాబోయే నీట్ పరీక్షపై మీడియాకు వివరించనున్నారు. విద్యార్థులు రీఎగ్జామ్ కు ఎలాంటి ఎగ్జామ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. మే 14న నీట్ పరీక్ష కోసం సన్నాహాలను అంచనా వేయడానికి కేంద్ర విద్యా మంత్రి అధికారిక నివాసంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. నీట్ యూజీ కోసం సన్నద్ధత, ఏర్పాట్లను చెక్ చేయడానికి విద్యా రంగంలోని సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. హాజరైన వారిలో ఉన్నత విద్యా కార్యదర్శి, పాఠశాల విద్యా కార్యదర్శి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) డైరెక్టర్ జనరల్, సీబీఎస్ఈ ఛైర్‌పర్సన్, కేంద్ర విద్యాలయ సంఘటన్ (కేవీఎస్)తో పాటు నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) కమీషనర్లు ఉన్నారు.

## ఫీజు అక్కర్లేదు.. పాత వివరాలతోనే అడ్మిట్ కార్డులు

నీట్ యూజీ రీ–ఎగ్జామ్‌కు సంబంధించి అభ్యర్థులు గతంలో (మే 2026 పరీక్ష కోసం) సమర్పించిన వివరాలు, ఎంచుకున్న పరీక్షా కేంద్రాల సమాచారమే రీఎగ్జామ్‌కు కూడా వర్తిస్తుందని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) స్పష్టం చేసింది. ఈ క్రమంలో విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం గానీ, అదనంగా ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం గానీ లేదు. పాత హాల్ టికెట్లను రీ–ఎగ్జామ్ కు పనికిరావు. ఎన్టీఏ మళ్లీ కొత్త హాల్ టికెట్లు జారీ చేస్తుంది. ఎన్టీఏ త్వరలోనే కొత్త అడ్మిట్ కార్డులను జారీ చేస్తుందని అధికారులు వెల్లడించారు.?

# వాహనదారులకు భారీ షాక్

దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకున్నాయి.

## లీటరుకు రూ.3 పెంపు!

దేశవ్యాప్తంగా పెట్రోల్ లీటరుకు సగటున రూ.3, డీజిల్ లీటరుకు రూ.3 చొప్పున పెంచుతూ చమురు సంస్థలు ఉత్తర్వులు జారీ చేశాయి. పెరిగిన ఈ ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. దీంతో వాహనదారులు బంకుల వద్దకు వెళ్లేసరికి కొత్త ధరలు దర్శనమిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, గత కొంతకాలంగా రిటైల్ ధరలను మార్చకపోవడంతో ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీలపై కలిపి నెలకు దాదాపు రూ.30,000 కోట్ల మేర రికవరీ లోపం ఏర్పడుతోందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ వెల్లడించారు. కేంద్రం ఎక్సైజ్ డ్యూటీని తగ్గించడం వల్ల నెలకు రూ.14,000 కోట్ల ఆదాయాన్ని కోల్పోతున్నా, ఓఎంసీల ఆర్థిక స్థితి దారుణంగా దెబ్బతినకుండా ఉండేందుకే ఈ ధరల పెంపు అనివార్యమైందని ప్రభుత్వం పేర్కొంది.

## ధరల పెంపునకు ప్రధాన కారణాలు

ముడి చమురు సెగ: అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 110 డాలర్ల మార్కును దాటడం. యుద్ధ ప్రభావం: ఇరాన్–ఇజ్రాయెల్ ఉద్రిక్తతల వల్ల సరఫరా గొలుసు దెబ్బతినడం.

కంపెనీల నష్టాలు: గత కొన్ని వారాలుగా ధరలు పెంచకపోవడం వల్ల చమురు కంపెనీలు రోజుకు రూ.1,000 కోట్లకు పైగా నష్టాన్ని చవిచూస్తున్నాయి. ఈ నష్టాలను పూడ్చుకునేందుకే ఈ భారం వేసినట్లు తెలుస్తోంది.

## నగరాల వారీగా పెట్రోల్ ధరల వివరాలు

దేశ రాజధాని న్యూఢిల్లీలో లీటరు పెట్రోల్‌పై రూ. 3.00 పెరగడంతో కొత్త ధర రూ. 97.77కు చేరింది. ఆర్థిక రాజధాని ముంబైలో రూ. 3.10 పెరిగి రూ. 106.64 వద్ద విక్రయించబడుతోంది. కోల్‌కతాలో రూ. 3.29 పెంపుతో రూ. 108.74కు, చెన్నైలో రూ. 3.10 పెంపుతో రూ. 103.90కు ధరలు చేరాయి. హైదరాబాద్‌లో అత్యధికంగా రూ. 3.39 పెరగడంతో లీటరు పెట్రోల్ ధర రూ. 110.89కి చేరి వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. గుంటూరులో లీటర్ పెట్రోల్ రూ.112.64 గా నమోదై.. దేశంలోనే టాప్ లో ఉంది. బెంగళూరులో రూ. 106.17, తిరువనంతపురంలో రూ. 110.75గా కొత్త ధరలు నమోదయ్యాయి.

## డీజిల్ ధరల పెంపు ఇలా

డీజిల్ ధరలు కూడా ఇదే స్థాయిలో పెరిగాయి. న్యూఢిల్లీలో లీటరు డీజిల్ రూ. 90.67 (+రూ. 3.00) కాగా, హైదరాబాద్‌లో రూ. 3.26 పెరిగి రూ. 98.96 వద్ద కొనసాగుతోంది. గుంటూరులో రూ.100.34 గా ఉండగా దేశ ఆర్థిక రాజధాని ముంబైలో రూ. 93.14, కోల్‌కతాలో రూ. 95.13, చెన్నైలో రూ. 95.47గా ధరలు ఉన్నాయి. అత్యధికంగా తిరువనంతపురంలో డీజిల్ ధర రూ. 99.63కు చేరువయ్యింది. స్థానిక వ్యాట్, డీలర్ కమిషన్ల ఆధారంగా ఆయా రాష్ట్రాల్లో ఈ ధరల్లో స్వల్ప మార్పులు కనిపిస్తున్నాయి.

## ప్రధాని పిలుపు.. ఆ వెంటనే బాదుడు!

విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు పౌరులందరూ ఇంధన వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని నరేంద్ర మోడీ గత ఆదివారమే పిలుపునిచ్చారు. మెట్రో సేవలు, ఈవీలు, కార్‌పూలింగ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని ఆయన సూచించారు. ప్రధాని ఈ విజ్ఞప్తి చేసిన కొద్ది రోజులకే ఇంధన ధరలను పెంచడం గమనార్హం. దీనివల్ల ప్రజలు స్వచ్ఛందంగానే ఇంధన వాడకాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ప్రతీకారం, ప్రచారం కోసం కాదు

**-బండి భగీరథ్ పోక్సో కేసు బాధితురాలి తల్లి లేఖ**

**-ప్రతీకారం, ప్రచారం కోసం తమ పోరాటం కాదని వెల్లడి**

**-న్యాయం, భద్రత, గౌరవం కోసమేనని స్పష్టం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బండి భగీరథ్ పోక్సో కేసు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారగా ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసి, స్టేట్మెంట్ ఇచ్చిన బాధిత బాలిక తల్లి తాజాగా సుదీర్ఘ లేఖను విడుదల చేశారు. చట్టాన్ని గౌరవించి నిబంధనల మేరకు మైనర్ బాలిక వివరాలు, గుర్తింపును రహస్యంగా ఉంచుతున్నామని తేల్చి చెప్పారు. తన బిడ్డకు రక్షణ, గౌరవం, భవిష్యత్ ఉండాలని భావించి ఈ ప్రకటన చేస్తున్నట్లు తెలిపారు. తమది ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబం అని పేర్కొన్నారు. రాజకీయం చేయడం కోసమో లేక ఆర్థిక అవసరాల కోసమో, ప్రతీకారం లేదా ప్రచారం కోసమో తాను ఈ ప్రకటన చేయడం లేదని తన బిడ్డకు, తన కుటుంబానికి న్యాయం జరగడం కోసమే ఈ ప్రకటన చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ విషయంలో మౌనంగా ఉండటం కంటే నిజం చెప్పడమే అవసరమని భావించి ఈ విషయాలు వెల్లడిస్తున్నానని బాధితురాలి తల్లి చెప్పారు. సోషల్ మీడియాలో, మీడియాలో రకరకాల కథనాలు వెలువడుతున్న వేళ ఇది ముఖ్యమని వెల్లడించారు. తన కుమార్తెకు 2025లో బండి భగీరథ్‌తో పరిచయం ఏర్పడిందని చెప్పినట్లు తెలిపారు. అయితే తమ కుమార్తెకు చదువుపై ఆసక్తి తగ్గేలా చేసి ఆమెతో శారీరక సంబంధం కోసం తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారంటూ బండి భగీరథ్‌పై బాధితురాలి తల్లి తీవ్ర ఆరోపణలు చేశారు. 2025 డిసెంబర్ 31వ తేదీ రాత్రి నుంచి ఆ మరుసటి రోజు జనవరి 1వ తేదీ తెల్లవారుజామున వరకు మొయినాబాద్‌లో జరిగిన సంఘటనలను ఆమె వివరించారు.తన కుమార్తెను మద్యం సేవించమని బండి భగీరథ్ ఒత్తిడి చేసి ఆమె బలహీన స్థితిలో ఉన్న సమయంలో అనుచితంగా ప్రవర్తించాడని ఆమె చెప్పుకొచ్చారు. ఈ సంఘటనతో తమ కుమార్తె తీవ్ర భయాందోళనకు గురైనట్లు చెప్పారు. చాలా రోజులు అవమానంగా మానసిక వేదనను అనుభవించిందని తెలిపారు. ఈ వ్యవహారంలో ప్రస్తుతం సిట్ దర్యాప్తు కొనసాగుతోందని నిజానిజాలు తప్పకుండా బయటికి వస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తమ వద్ద వాట్సాప్ చాటింగ్‌లు, మెసేజ్‌లు, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఆధారాలు కూడా ఉన్నాయని ఆమె వెల్లడించారు.మరోవైపు.. చాటింగ్‌లో బండి భగీరథ్ క్షమాపణలు చెప్పడం ఎమోషనల్‌గా తన కుమార్తెపై ఒత్తిడి తీసుకురావడం వంటివి చేశాడని బాధితురాలి తల్లి ఆరోపించారు. డిజిటల్ ఆధారాలను భద్రపరచి ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించాలని ఆమె పోలీసులను కోరారు. ఈ ఏడాది జనవరిలో బ్రేకప్ చెప్పిన తర్వాత తమ కుమార్తె మానసిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నదని వెల్లడించారు. ఎప్పుడూ ఆనందంగా ఉండే తమ కుమార్తె ఒక్కసారిగా మౌనంగా ఉండి మానసికంగా కుంగుబాటుకు గురైందని తెలిపారు. అప్పుడు కూడా బండి భగీరథ్ నుంచి తమకు పలుమార్లు కాల్స్ వచ్చాయని తెలిపారు.ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు తాము ప్రయత్నించామని అయితే పరోక్షంగా ఒత్తిళ్లు, రాజీ కుదుర్చుకునే ప్రయత్నాలు జరిగాయని కేసు పెట్టొద్దంటూ కోరారని బాధితురాలి తల్లి వెల్లడించారు. ఏప్రిల్ 21వ తేదీన తమ కుటుంబంపై బ్లాక్‌మెయిల్, డబ్బుల కోసం వేధించడం వంటి ఆరోపణలతో ఫిర్యాదులు నమోదు కావడంతో తీవ్ర భయాందోళనకు గురైనట్లు చెప్పారు. బాధితురాలకు న్యాయం చేయాల్సింది పోయి తమపైనే ఫిర్యాదులు పెట్టి, తమను నిందితులు చేసే ప్రయత్నం జరిగిందని వాపోయారు.ఏప్రిల్ 22వ తేదీన బీజేపీకి చెందిన ఒక వ్యక్తి తమ ఇంటికి వచ్చి మాట్లాడాడని ఆ తర్వాతి రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని తాము కలిసినట్లు చెప్పారు. భరోసా కోసం వెళ్లిన తమను వారు భయపెట్టారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి తాము భయం, మానసిక ఒత్తిడితో జీవిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఎట్టకేలకు ఈనెల 8వ తేదీన పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించి పోక్సో కేసు నమోదు చేశామని చెప్పారు.మైనర్ బాలిక కేసు అయినప్పటికీ 5 గంటలకుపైగా తాము పోలీస్ స్టేషన్‌లోనే పడిగాపులు కాయాల్సి వచ్చిందని తెలిపారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాము కోరిన తర్వాత పోలీసులు తమ ఫిర్యాదును తీసుకున్నట్లు చెప్పారు. అప్పుడు తమ కుమార్తె మానసికంగా కుంగిపోయిందని తెలిపారు. మైనర్ బాలిక ఇచ్చిన వాంగ్మూలం తర్వాత నాన్ బెయిలబుల్ సెక్షన్లను చేర్చినట్లు వెల్లడించారు. ఇక ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడంతో కేసు దర్యాప్తులో వేగం పెరిగినట్లు తెలిపారు. ఇక ఈ కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ ఇప్పటికీ స్వేచ్ఛగా బయట తిరుగుతున్నాడని బాధితురాలి తల్లి ఆరోపించారు. ఈ కేసు నుంచి దృష్టి మళ్లించేందుకు తమ కుమార్తె బర్త్ సర్టిఫికెట్ల విషయంలో అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం బయటికి రాకముందే డేట్ ఆఫ్ బర్త్ రికార్డులను సవరించారని ఆమె తెలిపారు. పోక్సో కేసులో చట్టం ప్రకారం బాలికకు అందే రక్షణను ఎవరూ తొలగించలేరని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వానికి బాధితురాలి తల్లి కీలక విజ్ఞప్తి చేశారు. బెదిరింపులు, మానసిక ఒత్తిళ్లు, సోషల్ మీడియాలో తమను టార్గెట్ చేయడం నుంచి రక్షణ కల్పించాలని కోరారు. కోర్టులు, దర్యాప్తు సంస్థలు, మహిళా కమిషన్లు, బాలల హక్కుల సంస్థలు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కేసులో ప్రతీ ఆధారాన్ని చట్ట ప్రకారం భద్రపరిచి దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితురాలి గుర్తింపును బయట పెట్టవద్దని ఈ సందర్భంగా మీడియా, సోషల్ మీడియాను కోరారు. ఇలా చేయడం వల్ల తమ కుమార్తె అనుభవిస్తున్న మానసిక వేదన మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. చివరికి నిజం, న్యాయం గెలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో దారణమైన పరిస్థితులు

**- దేనినేని అవినాష్**

**విజయవాడ** విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పేషెంట్ కి తీసివేసిన కాలుని కుక్క పిక్కు తినటం అక్కడి పరిస్థితులు తెలియచేస్తుందని వైకాపా నేత దేవినేని అవినాష్ అన్నారు.సభ్య సమాజం తలదించుకునేలా అక్కడ అధికారులు పనిచేస్తున్నారు. వైద్యశాఖ మంత్రి,, ముఖ్యమంత్రి ఏమి అయిపోయారు. రైతులను, మహిళలను, విద్యార్థులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వాసుపత్రి లో వెంటిలేటర్లు కావాలని అడుగుతుంటె వాటిని ఏర్పాటు చేయలేకపోయారు. ఏసీలు కూడా పనిచేయడం పూర్తిగా మానేశాయి. వైసిపి హయాంలో ప్రభుత్వాసుపత్రిలో 90 కోట్ల అంచనాతో చేపట్టిన భవన నిర్మాణ పనులు ఇంకా నత్తనడకన సాగుతూనే ఉన్నాయి. చంద్రబాబుకి ఢిల్లీ పర్యటన మీద ఉన్న శ్రద్ధ పేదల ఆరోగ్యం మీద లేదు. నారా లోకేష్ ఎక్కడ తిరుగుతాడో ఆయనకే తెలియదు. హాస్పిటల్ లో సరిపడా స్టాఫ్ ను కూడా నియమించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. పేషెంట్ ను వార్డు మార్చాలంటే బంధువులే మోయాల్సిన పరిస్తితి నెలకొని ఉందని అన్నారు.40 సంవత్సరాల అనుభవం ఉందని డబ్బా కొట్టుకునే చంద్రబాబు పాలన వలన ఎవరికి ఉపయోగమని అడిగారు.జగన్ పాలన చూసి చంద్రబాబు చాలా నేర్చుకోవాలి. కరోనా సమయంలో కూడా దమ్ముగ ధైర్యంగా పరిపాలన చేసిన ఘనత జగన్ ది. జగన్ హయాంలో ఏ ఒక్క పేషెంట్ కూడా ఇబ్బందులు పడిన దాఖలాలు లేవు. ఆరోగ్య శ్రీ కూడా తీసివేసే పరిస్తితి కూటమి నేతలు తీసుకొచ్చారు. ఇలాంటి దారుణమైన పరిస్థితులు గతంలో ఎప్పుడు లేవు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి పేద ప్రజలకు మెరుగైన వైద్యం ఇవ్వాలి. సరిపడ స్టాఫ్ ను నియమించి ప్రభుత్వ ఆసుపత్రులపై ద్యాస పెట్టాలి. దేశం మొత్తం మీద పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల్లో ఆంధ్రా ప్రదేశ్ ది నంబర్ వన్ స్థానం. నారా లోకేష్ పాదయాత్ర సమయంలో పెట్రోల్ డీజిల్ ధరలు ఎట్టి పరిస్థితుల్లో పెరగనివ్వం అని చెప్పారు ఇప్పుడు ఏమి చేస్తారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్ర సైకిల్ యాత్ర

**మచిలీపట్నం** ప్రజలందరూ నా దేశం నా బాధ్యత అనే నినాదంతో ముందుకు సాగాలని రాష్ట్ర గనులు భూగర్భనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంత్రి రవీంద్ర సైకిల్ పై వచ్చారు. ప్రధాని పిలుపుమేరకు ఆయన ఇంటి వద్ద నుంచి కార్యాలయానికి సైకిల్ మీద వచ్చి ప్రజానీకానికి తన సంకేతాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధ నేపథ్యంలో దేశంలో క్లిష్ట పరిస్థితులు ఎదురైతున్న దృష్ట్యా ముందస్తుగానే ప్రజల్ని అప్రమత్తం చేసిన ప్రధాని పిలుపును అందరూ గౌరవించాలన్నారు...దానిలో భాగంగానే ఇందనంతో పాటు వంటనూనె గ్యాస్ తదితర ఖర్చులన్నింటిని పరిమితం చేసుకోవాలని కోరారు ...రాష్ట్రంలో ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం తమ కాన్వాయ్ లను తగ్గించుకొని ఖర్చును ఆదాసేస్తున్నట్టు తెలిపారుదాంట్లో బాగానే ఈరోజు ప్రజా దర్బార్ కు సైకిల్ పై హాజరు కావడం జరిగిందన్నారు

## రైల్వే సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తా

**- దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధా వెల్లడి**



**దాచేపల్లి** నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలంలోని నడికుడి రైల్వే స్టేషన్ ను శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు రాధా తెలిపారు. ఈ సందర్భంగా రాధా స్టేషన్ సందర్శిస్తున్న సమయం లో కొన్ని సమస్యలను తాను గమనించినట్లు రాధా విలేకరులకు తెలిపారు. ముఖ్యంగా ప్లాట్‌ఫారమ్ నెం.2 మరియు 3ల రీనోవేషన్ పనుల కోసం ప్లాట్‌ఫారమ్‌ను తొలగించడం వల్ల, ఆ వైపున రైళ్లు ఆగిన సమయంలో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించాం అని అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత రైల్వే అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లడం జరిగింది రాధా తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌లోని స్టాల్స్‌లో నీటి బాటిళ్లు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న విషయాన్ని రాధా గుర్తించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రాధా కోరడం జరిగింది. నడికుడి ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో, స్థానిక ప్రజల సౌకర్యార్థం కొన్ని ముఖ్యమైన రైళ్లకు స్టాపేజీలు కల్పించాలని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఆ అంశాన్ని కూడా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు దృష్టికి తీసుకెళ్లి, వారి ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాధా ఎంఆర్పీఎస్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాధా విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తమకు ఎప్పటికప్పుడు సూచిస్తున్నారని రాధా విలేకరులకు తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకుని సమస్య ఎక్కడ ఉన్నా అక్కడే పరిష్కార దిశగా పని చేయడం కూటమి నాయకుల ప్రధాన కర్తవ్యం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త రాము, రైల్వే అధికారి కృపాకర్, స్టేషన్ మేనేజర్ కుందన్ కుమార్, ఇంటెలిజెన్స్ ఎస్ఐ ప్రసాద్, కూటమి నాయకులు ఫ్యూషన్, జొన్నలగడ్డ మణికంఠ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి సత్యానందం, ఎమ్మార్పీఎస్ దాచేపల్లి మండల కన్వీనర్ వెల్పుల మహేష్, జంగాల అమర్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య



**కోహెడ** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నారాయణపూర్ గ్రామంలో ఎన్ఆర్ ఈజిఎస్ పనులు పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య ఆయన మాట్లాడుతూ.వేసవి కాలము ఎండలు ఉన్నందున కూలీలందరు ఉదయము 6 గంటలకు లోపు పనికి హాజరుకావాలని ఆయన అన్నారు. పనిచేసిన అందరికీ కూలి డబ్బులు వారం కాకముందే అందరి అకౌంట్స్ నందు జమ చేయడం జరుగుతుందన్నారు. కూలీలు అందరూ పెద్ద మొత్తంలో రావాలని కోరారు. శుక్రవారం 180 మంది కూలీలు హాజరయ్యారు ఆయన అన్నారు. ఎక్కువ సంఖ్యల కూలీలు వచ్చే విధంగా చూసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్,పంచాయతీ కార్యదర్శి రాజక కుమార్ ఆదేశించారు.పనులు జరుగుతున్న ప్రదేశంలో హరి పుష్పలత, పాలకవర్గం ఏర్పాటుచేసిన అల్పాహారం కూలీలకు స్టీల్ ప్లేట్ల లో ఉపయోగించారు. కూలీలకు అందరికీ ప్లాస్టిక్ ప్లేట్లను వాడ వద్దని ప్లాస్టిక్ వలన వివిధ రకాల జబ్బులు రావడం జరుగుతుందని నిషేధించాలని అన్నారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**కొలిమిగుండ్ల** బనగానపల్లి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బారులో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి వినతి పత్రాలను అందజేశారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి వాటిని పరిష్కరిస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శి మురలీమోహన్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## రైల్వే సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తా

**దాచేపల్లి** నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలంలోని నడికుడి రైల్వే స్టేషన్ ను శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు రాధా తెలిపారు. ఈ సందర్భంగా రాధా స్టేషన్ సందర్శిస్తున్న సమయం లో కొన్ని సమస్యలను తాను గమనించినట్లు రాధా విలేకరులకు తెలిపారు. ముఖ్యంగా ప్లాట్‌ఫారమ్ నెం.2 మరియు 3ల రీనోవేషన్ పనుల కోసం ప్లాట్‌ఫారమ్‌ను తొలగించడం వల్ల, ఆ వైపున రైళ్లు ఆగిన సమయంలో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించాం అని అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత రైల్వే అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లడం జరిగింది రాధా తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌లోని స్టాల్స్‌లో నీటి బాటిళ్లు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న విషయాన్ని రాధా గుర్తించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రాధా కోరడం జరిగింది. నడికుడి ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో, స్థానిక ప్రజల సౌకర్యార్థం కొన్ని ముఖ్యమైన రైళ్లకు స్టాపేజీలు కల్పించాలని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఆ అంశాన్ని కూడా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు దృష్టికి తీసుకెళ్లి, వారి ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాధా ఎంఆర్పీఎస్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.


## పివిటిజిల సామాజిక,ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి, వారు ప్రతి ఒక్కరూ కుటుంబ సర్వేను సహకరించండి

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ .**



**ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు):మే.15:** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన లో భాగంగా పివిటిజి కుటుంబల యొక్క సమాచారం కొరకు నిర్వహిస్తున్న సర్వేకు మండల అభివృద్ధి అధికారి ముఖ్య భూమిక తీసుకొని ఈ యొక్క సర్వేను శత శాతం పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ ఆదేశించారు. భారతదేశంలోని గిరిజన జాతులలో అత్యంత అట్టడుగున ఉన్న వర్గాలైన, పివిటిజి కుటుంబాల యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి భారతదేశ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాలు దీర్ఘకాలికంగా అభివృద్ధిలో ఉన్న అంతరాలను తగ్గించడానికి మరియు దేశవ్యాప్తంగా ప్రతి పివిటిజి కుటుంబనికి అవసరమైన సేవలు అందేలా చూడటమే లక్ష్యంగా పెట్టుకున్నాది. సమగ్ర అభివృద్ధి ఫలితాలను సాధించడానికి, పివిటిజి కుటుంబాలకు అవసరమైన పథకాలు, ప్రయోజనాలు అందించడానికి వారి అందించే పథకాలు సమర్థవంతంగా అమలు చేసేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ కలసి వారి అభివృద్ధి లక్ష్యం తో పనిచేస్తున్నాయి.అందుకు గాను, పివిటిజి కుటుంబలను గుర్తించి, ధృవీకరించబడిన కుటుంబల వివరాలు, వారి స్థాయి సమాచారంను రూపొందించడానికి కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ సర్వే సేతు అనే మొబైల్ సర్వే అప్లికేషన్‌ను ద్వారా ప్రతి పివిటిజి కుటుంబల యొక్క సమాచారంను సేకరిస్తుంది.ఈ సమాచారం సేకరణలోభాగంగా ప్రభుత్వం ద్వారా నియమించిన సర్వేయర్లు ప్రతి కుటుంబన్ని సందర్శించి సర్వే చేయడం జరుగుతుంది.ఈ సర్వేలో భాగంగా మీ ఇంటికి వచ్చిన సర్వేర్లకు మీ కుటుంబ సభ్యుల వివరాలను అందించి నమోదు చేయించుకోవలెనని, ఇందులో భాగంగా మీ దగ్గర ఉన్న ధృవపత్రలు,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,బ్యాంకు ఎకౌంటు వివరాలు ,భూమి పట్టాలు, కుల దృవికరణ పత్రలను వారికి చూపించి సరైన సమాచారన్ని వారికి అందిచవలసి ఉంటుందని, ఈ సర్వే ద్వారా పివిటిజి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి నేరుగా వారి బ్యాంకు ఖాతాలో సొమ్ము చెల్లింపు జరుగునని, అలాగే గ్రామ స్థాయిలో ప్రభుత్వ సిబ్బంది అయిన పంచాయతి కార్యదర్శి, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వారి యొక్క పరిధిలో ఉన్న అన్ని పివిటిజి కుటుంబాలకు సర్వేయర్లు తో కలసి సర్వే పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సంబంధిత ఆదేశించారు.


## ప్రభుత్వ ఆసుపత్రుల్లో దారణమైన పరిసితులు

**- దేనినేని అవినాష్**

**విజయవాడ** విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పేషెంట్ కి తీసివేసిన కాలుని కుక్క పిక్కు తినటం అక్కడి పరిస్థితులు తెలియచేస్తుందని వైకాపా నేత దేవినేని అవినాష్ అన్నారు.సభ్య సమాజం తలదించుకునేలా అక్కడ అధికారులు పనిచేస్తున్నారు. వైద్యశాఖ మంత్రి,, ముఖ్యమంత్రి ఏమి అయిపోయారు. రైతులను, మహిళలను, విద్యార్థులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వాసుపత్రి లో వెంటిలేటర్లు కావాలని అడుగుతుంటె వాటిని ఏర్పాటు చేయలేకపోయారు. ఏసీలు కూడా పనిచేయడం పూర్తిగా మానేశాయి. వైసిపి హయాంలో ప్రభుత్వాసుపత్రిలో 90 కోట్ల అంచనాతో చేపట్టిన భవన నిర్మాణ పనులు ఇంకా నత్తనడకన సాగుతూనే ఉన్నాయి. చంద్రబాబుకి ఢిల్లీ పర్యటన మీద ఉన్న శ్రద్ధ పేదల ఆరోగ్యం మీద లేదు. నారా లోకేష్ ఎక్కడ తిరుగుతాడో ఆయనకే తెలియదు. హాస్పిటల్ లో సరిపడా స్టాఫ్ ను కూడా నియమించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. పేషెంట్ ను వార్డు మార్చాలంటే బంధువులే మోయాల్సిన పరిస్తితి నెలకొని ఉందని అన్నారు.40 సంవత్సరాల అనుభవం ఉందని డబ్బా కొట్టుకునే చంద్రబాబు పాలన వలన ఎవరికి ఉపయోగమని అడిగారు.జగన్ పాలన చూసి చంద్రబాబు చాలా నేర్చుకోవాలి. కరోనా సమయంలో కూడా దమ్ముగ ధైర్యంగా పరిపాలన చేసిన ఘనత జగన్ ది. జగన్ హయాంలో ఏ ఒక్క పేషెంట్ కూడా ఇబ్బందులు పడిన దాఖలాలు లేవు. ఆరోగ్య శ్రీ కూడా తీసివేసే పరిస్తితి కూటమి నేతలు తీసుకొచ్చారు. ఇలాంటి దారుణమైన పరిస్థితులు గతంలో ఎప్పుడు లేవు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి పేద ప్రజలకు మెరుగైన వైద్యం ఇవ్వాలి. సరిపడ స్టాఫ్ ను నియమించి ప్రభుత్వ ఆసుపత్రులపై ద్యాస పెట్టాలి. దేశం మొత్తం మీద పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల్లో ఆంధ్రా ప్రదేశ్ ది నంబర్ వన్ స్థానం. నారా లోకేష్ పాదయాత్ర సమయంలో పెట్రోల్ డీజిల్ ధరలు ఎట్టి పరిస్థితుల్లో పెరగనివ్వం అని చెప్పారు ఇప్పుడు ఏమి చేస్తారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు.


## శనిగరం గ్రామంలోసీసీ కెమెరాలను ప్రారంభించిన సిద్దిపేట జిల్లా డిసిపి కుషాల్కర్



**కోహెడ** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్ ప్రై.లీ. గ్రీన్వేస్ బయోఎనర్జీ ప్రై.లీ. కంపెనీ వారి సౌజన్యంతో సహకారంతో 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, ఇట్టి ప్రారంభం మహోత్సవ వేడుకలకు సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో సీసీ కెమెరాలను ప్రారంభించడం కోసం ముఖ్య అతిథిగా అదనపు డిసిపి కుషాల్కర్ విచ్చేసి సీసీ కెమెరాల ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. అధునిక సాంకేతికతను కలిగిన సీసీ కెమెరాలను గ్రామంలోని. ప్రధాన కూడళ్లు బస్‌స్టేషన్, గ్రామం ఎంట్రీ, ఎగ్జిట్‌లలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా,రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి నిషేధిత గంజాయి, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నియంత్రించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని,గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ శ్రీను,కోహెడ ఎస్సై అభిలాష్, గ్రామ సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పెరుక బుచ్చయ్య, వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు,మహళలు పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 2027 లో మోధీ చేతుల మీదుగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం

**మంత్రి నిమ్మల రామానాయుడు.**

**పోలవరం నిర్వాసితులకు నాలుగో విడతగా 307 కోట్లు పంపిణీ**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నాలుగో విడతగారూ. 307 కోట్లు నిధులు నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసినట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ నిధులను శుక్రవారం నిర్వాసితులకు అందజేసారు. ఈ వివరాలను రామానాయుడు మీడియాకు వెల్లడించారు. 2014 –19 తెలుగుదేశం హయాంలో 72 శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్టు ను జగన్ తన ఐదేళ్ల కాలంలో రివర్స్ టెండరింగ్ పేరిట విధ్వంసానికి పాల్పడ్డాడని విమర్శించారు. పోలవరం ఉనికినే ప్రశ్నార్ధకం చేశాడు అన్నారు. రేపు మాపంటూ నాలుగు గడువులు చెప్పి పూర్తి చేయలేక చేతులెత్తేసాడు అన్నారు. పైగా అసలు పోలవరం పూర్తవుతుందో లేదో, ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితిలో కి పోలవరాన్ని నెట్టేసాడన్నారు. తెదేపా హయాంలో కేంద్ర నిధులు కోసం ఎదురు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పనులు చకచకా చేసేవారమన్నారు. అందువలన అప్పుడు 72 శాతం పూర్తయిందన్నారు. ఐదేళ్ల జగన్ హయాంలో కేవలం రెండు శాతం, అది కూడా దోచుకోవడానికి వీలైన మట్టి పనులు మాత్రమే చేసి, పోలవరాన్ని మట్టికరిపించాడన్నారు. అలాగే పోలవరానికి అమూల్యమైన ఆస్తులు ఇచ్చిన నిర్వాసితులను తన హయాంలో జగన్ తీవ్ర నిర్లక్ష్యం చేశాడు అన్నారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనూ, నేడు కూటమి ప్రభుత్వ హయాంలోనూ నిర్వాసితులను నిండు మనసుతో ఆదుకున్న నిజమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని రామానాయుడు చెప్పారు.

## కూటమి పాలన రాష్ట్ర యువతకు స్వర్ణ యుగంలా మారింది

**మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



అమరావతి (ప్రశ్న న్యూస్) కూటమి పాలన రాష్ట్ర యువతకు స్వర్ణ యుగంలా మారిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ కూటమి పాలన రాష్ట్ర యువతకు స్వర్ణ యుగంలా మారింది. రాష్ట్రంలో యువతకు ఓవైపు పెట్టుబడులు, పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ.. మరో వైపు ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీతో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1523 ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి నేడు నోటిఫికేషన్ విడుదల చేశాం. ఎన్నో ఏళ్ల నుంచి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. ఏ పత్రికలు చూసిన వాటి నిండా ఉద్యోగాల ప్రకటనలే, ఏ ప్రాంతంలో చూసిన యువత ముఖాల్లో చిరునవ్వులే. మెగా డిఎస్సితో 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం. దివ్యాంగ బ్యాక్లాగ్, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాం. ఎన్నికల్లో చెప్పిన విధంగా ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ఇది యువ నాయకుడు, మంత్రి లోకేశ్ చిత్తశుద్ధి, కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. గత 5 ఏళ్ళు జగన్ నిరుద్యోగుల్ని నమ్మించి మోసం చేశారు. నాడు జగన్ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకపోగా, రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు తరిమేసి యువతను రోడ్డున పడేశారు. నేడు యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్ఫూర్తి అభినందనీయమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.






## మనమిత్ర వాట్సప్ ద్వారా దర్శనం మరియు

# ఆర్జితసేవా టికెట్లు: ఈవో శ్రీశైలం.

- మనమిత్ర వాట్సప్ నందు అందుబాటులో శ్రీస్వామివారి స్పర్శదర్శనం టికెట్లు
- దర్శనాలతో పాటు మొత్తం 18 రకాల సేవాటిక్కెట్లను మనమిత్ర ద్వారా పొందే అవకాశం
- విరాళాలు కూడా మనమిత్ర ద్వారా చెల్లించే సౌకర్యం.
- మనమిత్ర ద్వారా పరోక్షసేవా టికెట్లు కూడా పొందే సదుపాయం
- కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) శ్రీస్వామివారి స్పర్శదర్శనం టికెట్లు కూడా మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం కల్పించామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు పేర్కొన్నారు.దర్శనాలతో పాటు మొత్తం 18 రకాల సేవాటికెట్లను మనమిత్ర వాట్సప్ ద్వారా పొందేఅవకాశం ఉందన్నారు. అదేవిధంగా విరాళాలు కూడా ఈ మనమిత్ర వాట్సప్ ద్వారా చెల్లించే వీలు కల్పించబడిందన్నారు. భక్తులకు మనమిత్రపై అవగాహన కల్పించేందుకు క్షేత్రపరిధిలో విస్తృతంగా మనమిత్ర బోర్డులను ఏర్పాటు చేయబడటం జరిగిందన్నారు. అదేవిధంగా క్యూ కాంప్లెక్సు ఎదురుగా మనమిత్ర సహాయ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇంకా సి.ఆర్.ఓ కార్యాలయం, గణేశసదన్ మొదలైనచోట్ల కూడా మనమిత్ర సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.
అలాగే పరోక్షసేవాటికెట్లను కూడా మనమిత్ర ద్వారా పొందవచ్చునని, శ్రీశైలానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా సేవలను పరోక్షంగా జరిపించుకునే వీలుగా దేవస్థానం ఈ పరోక్షసేవలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఆయా పౌరసేవలను సమర్థవంతంగా, వేగంగా, పారదర్శకంగా అందించేందుకు వీలుగా వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు పలు శాఖలకు సంబంధించిన ఆయా సేవలను పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆయా సేవలను సులభతరంగా అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. కాగా ఈ మనమిత్ర వాట్సాప్ ద్వారా దేవదాయశాఖ పరిధిలోని పలు ఆలయాల దర్శనం టికెట్లు, ఆర్జితసేవాటికెట్లు, ప్రసాదాల టికెట్లు మరియు విరాళాలను చెల్లించే విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ వాట్సాప్ ద్వారా శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయఅభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన 18 ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను కూడా పొందవచ్చునని పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వహణాధికారి కోరారు.

# మహానాడు నిర్వహణకు క్లస్టర్ల వారీ ఏర్పాట్లు చేయాలి

- టీడీపీ అధినేత చంద్రబాబు - రెండు రోజుల పాటు హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు
- పార్టీ కేంద్ర కార్యాలయంలో భౌతికంగా, జిల్లాల్లో వర్చువల్ గా మహానాడు
- దేశ ప్రస్తుత పరిస్థితులు, ప్రధాని సూచనలతో మహానాడు నిర్వహణలో కీలక నిర్ణయం
- కోవిడ్ సమయంలో 2 సార్లు వర్చువల్ గా మహానాడు నిర్వహించిన టీడీపీ
- ప్రత్యేక పరిస్థితుల్లో హైబ్రీడ్ పద్దతిలో 2026 మహానాడు
- సీఎం చంద్రబాబు నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్సులో హైబ్రిడ్ పద్దతికే మొగ్గు చూపిన లీడర్లు
- మహానాడు నిర్వహణకు క్లస్టర్ల వారీ ఏర్పాట్లు చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశం



అమరావతి(ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పసుపు పండుగ 'మహానాడు'ను ఈ ఏడాది హైబ్రీడ్ పద్ధతిలో చేపట్టాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా, ప్రధాని సూచనలు చేసిన క్రమంలో నెల్లూరులో జరిపే మహానాడు నిర్వహణపై గత 2 రోజుల నుంచి చర్చ జరుగుతోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు అండమాన్ నుంచి తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు మూడు రోజుల మహానాడు కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉంటుంది. ఈ క్రమంలో నెల్లూరులో మూడు రోజుల మహానాడు నిర్వహణకు పెద్ద ఎత్తున వాహనాలను వినియోగించాల్సి వస్తోంది. ప్రధాని సూచనల మేరకు పొదుపు మంత్రం పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పిలుపు ఇచ్చింది. ఈ మేరకు స్వయంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పొదుపు చర్యలు మొదలుపెట్టారు. తమ కాన్వాయిలోని వాహనాలను తగ్గించుకున్నారు. ఈ పరిస్థితుల్లో నెల్లూరులో మూడు రోజుల మహానాడు కోసం అందరూ సమావేశం కావడం దీని కోసం పెద్ద ఎత్తున వాహనాలను వినియోగించడం సబబు కాదనే అభిప్రాయాన్ని టీడీపీలోని కొందరు నేతలు వ్యక్తం చేశారు. దీంతో శుక్రవారం ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ముఖ్య నేతలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహానాడు నిర్వహణ విషయంలో వారి అభిప్రాయాలను సీఎం చంద్రబాబు స్వీకరించారు. ఈ ప్రత్యేక పరిస్థితుల్లో మహానాడు నిర్వహణ చేపట్టడం సబబు కాదనే భావనను దాదాపు అందరూ వ్యక్తం చేశారు. దీంతో పార్టీ సెంట్రల్ ఆఫీస్ కేంద్రంగా రెండు రోజుల పాటు అంటే ఈ నెల 27, 28 తేదీల్లో మహానాడును హైబ్రిడ్ పద్దతిలో జరపాలనే నిర్ణయానికి టీడీపీ అధినాయకత్వం వచ్చింది. ఒక బాధ్యతాయుతమైన రాజకీయ పార్టీగా అందరికీ ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశంతో హైబ్రిడ్ పద్దతిలో మహానాడును నిర్వహించనున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో భౌతికంగా సమావేశం జరపనుండగా క్షేత్రస్థాయి వరకు పార్టీ శ్రేణులు వర్చువల్ పద్ధతిలో అనుసంధానమయ్యేలా సాంకేతిక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన కార్యాలయంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర, రాష్ట్ర కమిటీల సభ్యులతో పాటు అధికార ప్రతినిధులు ఆహ్వానితులుగా హాజరవుతారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నాయకులు తమ తమ నియోజకవర్గాల నుండే ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ చర్చల్లో చురుగ్గా పాల్గొంటారు.

### కార్యకర్తల భాగస్వామ్యం కోసం క్లస్టర్ల వారీ ఏర్పాట్లు

ఇక ఈ మహానాడులో కార్యకర్తలను భాగస్వామ్యం చేసే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,848 క్లస్టర్ల పరిధిలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఆయా క్లస్టర్ల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వర్చువల్ గా మహానాడును వీక్షించేలా, తమ అభిప్రాయాలను పంచుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో కోవిడ్ విపత్తు సమయంలో 2020, 2021 సంవత్సరాల్లో వర్చువల్ పద్దతిలో మహానాడును నిర్వహించారు. ఇప్పుడు అదే తరహాలో కార్యకర్తలంతా మహానాడు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పార్టీ అధినాయకత్వం సూచించింది. వేదిక మారినప్పటికీ మహానాడు ప్రాముఖ్యత, స్ఫూర్తి ఏ మాత్రం తగ్గకుండా నిర్వహించాలని సీఎం స్పష్టం చేశారు. రాజకీయ తీర్మానాలు, ప్రజా అంశాలపై చర్చలు లోతుగా చేపట్టాలని సూచించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయాన్ని గౌరవిస్తూ, పార్టీ శ్రేణులందరూ డిజిటల్ పద్ధతిలో రెండు రోజుల మహానాడు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ అధినాయకత్వం కోరింది.

## ఆరోగ్య సేవలే లక్ష్యంగా యోగా గురు

# అల్లే సత్తయ్య శిక్షణ తరగతులు





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సమాజానికి ఆరోగ్యమే మహాభాగ్యమనే భావనతో యోగ గురువు అల్లే సత్తయ్య సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించాలనే సంకల్పంతో ఆయన ఉచిత యోగ శిక్షణలు, ధ్యాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా పిల్లలు, యువతలో క్రమశిక్షణ, ఆరోగ్య అవగాహన పెంచేందుకు ప్రత్యేక సమ్మర్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నారు.పోల్ బాక్స్ చమన్‌లోని కారుణ్యభారతి చిత్రగుప్త దేవాలయం లక్ష్మీ టెంపుల్ ప్రాంగణంలో జరుగుతున్న ఈ ఉచిత సమ్మర్ క్యాంప్‌కు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. యోగా, ప్రాణాయామం, ధ్యానం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో శిక్షణ ఇస్తూ చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం



పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారు. ఉదయం వేళల్లో నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరంలో పెద్ద సంఖ్యలో పిల్లలు, మహిళలు పాల్గొంటున్నారు."ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే నా లక్ష్యం" అని అల్లే సత్తయ్య పేర్కొన్నారు. సేవా భావంతో ఎలాంటి పారితోషికం ఆశించకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. సమాజానికి ఉడత భక్తిగా సేవలందిస్తున్న అల్లే సత్తయ్య వంటి వ్యక్తులు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా కొనసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లలో వరి ధాన్యం దిగుమతి ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎన్ని లారీలు వచ్చాయి, ఎన్ని అన్లోడింగ్ చేశారు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోల ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని వారు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు ఈసారి ధాన్యం తరలింపులో లారీలు, వ్యాన్లు, ట్రాక్టర్లు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. దాన్యం దిగుమతి కోసం సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లలో వాడుకునేందుకు ప్రభుత్వ అనుమతి ఇచ్చిందని వెల్లడించారు. ఇక్కడ హమాలీలు వెంటవెంటనే ధాన్యం దిగుమతి చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భోజన, వసతి, వైద్య సదుపాయం కల్పిస్తున్నారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. గతంలో కంటే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు తుమ్మల నాగేశ్వరరావు అందరి సహకారంతో దాన్యం కొనుగోలు ప్రక్రియ సాగుతుందని తెలిపారు.

# గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇంటి ప్రారంభం

**- 7 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరు**

**- డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మాటలకే పరిమితమైన హామీలను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుపేదలకు సొంత గృహం కల్పించాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో 7 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సహాయం, రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, గాడిపల్లి శ్రీనివాస్, సుకేందర్ రెడ్డి, ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి, జాకేర్, కొండల్ రెడ్డి, సబ్బని నరేష్, అంజత్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభం

**ముఖ్య అతిథులుగా తొగుట సిఐ లతీఫ్ రాయపోల్ ఎస్సై మానస**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో గ్రామ భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరాలను తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై మానస ప్రారంభించారు. తొగుట సీఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై మానస మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతా భావన పెరుగుతుందని పోలీసులు తెలిపారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉపయోగకరమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎక్కాల శ్యామల మల్లేష్, ఉప సర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**- పేదలకు అండగా ప్రభుత్వం - ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ.. వైద్య ఖర్చులు పేద ప్రజలకు భారంగా మారకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా తాను నిరంతరం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం వారి వెన్నంటే ఉంటుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతోమందికి ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం లభిస్తోందన్నారు. మే నెలలో ఇప్పటి వరకు ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి మొత్తం రూ.47 లక్షల 81 వేల 500 విలువైన 181 చెక్కులు మంజూరు కాగా, అందులో భాగంగా ఈరోజు పలువురు లబ్ధిదారులకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈరోజు చెక్కులు పొందిన వారిలో గుడ్డోజి మధుకిరణ్‌కు రూ.24 వేల, ఎం.డి. షరీఫ్‌కు రూ.60 వేల, మహమ్మద్ షకీల్‌కు రూ.18 వేల, దొడ్ల మల్లయ్యకు రూ.12 వేల, నాయిని బాబుకు రూ.20,500, ఆర్. మల్లారెడ్డికి రూ.60 వేల, ఎం. క్యాతమ్మకు రూ.11,500, దోమకొండ సత్తయ్యకు రూ.11 వేల, చినమౌలు జ్యోతికి రూ.24 వేల, నుస్రత్ బేగంకు రూ.42 వేల, గొట్టె కనకయ్యకు రూ.60 వేల అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీవారికి ఇన్నోవా కారు విరాళం: టిటిడి



తిరుమల (ప్రశ్న న్యూస్ )చెన్నైకు చెందిన పోసన ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ మగేష్ సుందర్ శుక్రవారం టీటీడీకి రూ.40 లక్షలు విలువచేసే టోయోటా ఇన్నోవా హైక్రాస్ వి.జెడ్ మోడల్ కారును విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలో ముందు కారుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు కారు తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఐ శ్రీ కృష్ణయ్య పాల్గొన్నారు.

# వర్షాకాలానికి ముందస్తు చర్యలు

**వరద ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్ ఆకస్మిక పర్యటన**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పలు వరద ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి గంగిశెట్టి చందన రవీందర్ ఆకస్మికంగా పర్యటించారు. డ్రైనేజీలు, కాలువల పరిస్థితిని స్వయంగా పరిశీలించి, వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మురుగు నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం, చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు ప్రారంభించాలని సూచించారు. ప్రజల భద్రత, సౌకర్యాల పరిరక్షణే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగ రావు, కౌన్సిలర్లు గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, నాయిని సత్యలక్ష్మి యాదగిరి, నక్క సంతోషి రాములు తదితరులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గోమాతల పరిరక్షణలో దాతల సహకారం ప్రశంసనీయం

**- టిటిడి జేఈవో డా. ఎ. శరత్**

**- అకాల వర్షాల నుండి ఎండుగడ్డిని సంరక్షించాలి**



తిరుపతి (ప్రశ్న న్యూస్) టిటిడి ఎస్వీ గోశాలకు భక్తులు, దాతలు విరాళంగా అందించిన 180 లారీల ఎండుగడ్డిని అకాల వర్షాల నుండి రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని టిటిడి జేఈవో (వైద్యం ఉ విద్య) డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అధికారులతో కలిసి ఎస్వీ గోశాలను పరిశీలించిన ఆయన, గోవుల సంరక్షణ, ఎండుగడ్డి నిల్వలు, మౌలిక సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతల సేవలో భాగంగా ఎండుగడ్డి దానాన్ని అందించిన టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, నెహ్రూ ఫౌండేషన్ శ్రీనివాస సేవా ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ టి. సత్యనారాయణలను జేఈవో ప్రత్యేకంగా అభినందించారు. గోసంరక్షణ మహోన్నతమైన ధార్మిక సేవ అని పేర్కొంటూ, గోవుల పరిరక్షణకు మరింత మంది దాతలు ముందుకు వస్తే టిటిడి సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. గోశాలకు దానంగా వచ్చిన ఎండుగడ్డిని శాస్త్రీయ విధానంలో విభజించి నిల్వ చేయాలని, వర్షాల ప్రభావం లేకుండా టార్పాలిన్ కవర్లతో భద్రపరచాలని అధికారులకు సూచించారు. గోవులకు ఎటువంటి ఆహార కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్"పరిశీలనటిటిడి ఆధ్వర్యంలో స్వదేశీ ఆవుల జన్యు పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యంగా నిర్మాణంలో ఉన్న "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్"లో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జేఈవో సూచించారు. సెంటర్ పూర్తయిన అనంతరం పాలు ఇచ్చే ఆవుల సంఖ్య, భవిష్యత్తులో అవసరమయ్యే పాల ఉత్పత్తి సామర్థ్యం, పాలు సేకరణ, నెయ్యి తయారీ, పెరుగు--మజ్జిగ పంపిణీ, మానవ వనరుల వినియోగం తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్వీ గోశాల డైరెక్టర్ డా. ఏవీఎన్ శివకుమార్, డిఈ దామోదర్, మేనేజర్లు మృదుల, గౌరీ, అసిస్టెంట్ డైరెక్టర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొల్లు రవీంద్ర సైకిల్ యాత్ర

**మచిలీపట్నం** ప్రజలందరూ నా దేశం నా బాధ్యత అనే నినాదంతో ముందుకు సాగాలని రాష్ట్ర గనులు భూగర్భనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంత్రి రవీంద్ర సైకిల్ పై వచ్చారు. ప్రధాని పిలుపుమేరకు ఆయన ఇంటి వద్ద నుంచి కార్యాలయానికి సైకిల్ మీద వచ్చి ప్రజానీకానికి తన సంకేతాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధ నేపథ్యంలో దేశంలో క్లిష్ట పరిస్థితులు ఎదురైతున్న దృష్ట్యా ముందస్తుగానే ప్రజల్ని అప్రమత్తం చేసిన ప్రధాని పిలుపును అందరూ గౌరవించాలన్నారు...దానిలో భాగంగానే ఇందనంతో పాటు వంటనూనె గ్యాస్ తదితర ఖర్చులన్నింటిని పరిమితం చేసుకోవాలని కోరారు ...రాష్ట్రంలో ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం తమ కాన్వాయ్ లను తగ్గించుకొని ఖర్చును ఆదాసేస్తున్నట్టు తెలిపారుదాంట్లో బాగానే ఈరోజు ప్రజా దర్బార్ కు సైకిల్ పై హాజరు కావడం జరిగిందన్నారు

# ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలి

**- బయలజిస్ట్ సత్యనారాయణ.**




విజయవాడ (ప్రశ్న న్యూస్) నగరంలో పెరుగుతున్న దోమల సమస్యను నియంత్రించేందుకు ప్రతి ఇంట్లో ఫ్రైడేను, డ్రై డే గా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ ఏ. జె. సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం వద్దేట కాలనీ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి ఆ ప్రాంతంలో గల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ ఏ. జె. సత్యనారాయణ మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యలను నియంత్రించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా నగరంలో ఉన్న కాలువల్లో పూడికలు తొలగించి నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చూసుకుంటున్నారని, ట్రాక్టర్ మెషిన్ తో బోట్ల సహాయంతో సిబ్బంది కాలువల్లో పర్యటించి గుర్రపుడెక్కలను, వ్యర్థాలను తొలగిస్తున్నారని, సిబ్బంది వెళ్లలేని చోట డ్రోన్ ని పంపించి ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేసి దోమల లార్వా ఉత్పన్నమవుకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరోవైపు నగర పరిధిలో ఫాగింగ్, స్ప్రేయింగ్, మరి కొన్నిచోట్ల దోమల లార్వాని తినే గంబోజియా చాపలను విడుదల చేస్తూ నగరంలో దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒకవైపు విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతి ఇంట్లో దోమలు ఉత్పన్నం అవ్వకుండా డ్రైడే పాటించాలని అది ప్రతి శుక్రవారం పాటిస్తే ప్రతి ఇంట్లో దోమల సమస్యలు ఉండవని అన్నారు. ప్రతి శుక్రవారం తమ ఇంట్లో ఇంటి చుట్టు పరిసరాలలో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా తొట్లు, వాడుక లేని బకెట్లు, మగ్గులు, డ్రమ్ములు, పూల కుండీలు, అలా ఏ వస్తువు అయినా వాడుకంలో లేనివి అందులో నీటి నిల్వ ఉండే అవకాశం ఉన్నవి, ప్రతి శుక్రవారం వాటిని గమనించి ఆ నిల్వ ఉన్న నీరుని పారవేస్తే ఇంట్లో దోమల సమస్య తగ్గుతుందని అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వారి ఇంటి వద్దకు వెళ్లి నీటి నిల్వలు ఎక్కువగా ఉండే అవకాశం ఎక్కడ ఉన్నాయని చూపించి, వాటిని పారేస్తే అందులో లార్వా చచ్చిపోతుందని వారికి అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం దీన్ని పాటిస్తే దోమలను శాశ్వతంగా నియంత్రించవచ్చని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా లేని విద్యుత్ కోత, మంచినీటి కోత మచిలీపట్నంలో ఎందుకు: లంకిశెట్టి బాలాజీ



మచిలీపట్నం (ప్రశ్న న్యూస్)రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గత 15 సంవత్సరాలుగా మచిలీపట్నంలో ఉదయం గంటసేపు విద్యుత్ కోతలు విధించడం రోజు విడిచి రోజు 40 నిమిషాలు మాత్రమే మంచినీళ్లు ఇవ్వడం తో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ కు ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ కు శుక్రవారం ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మచిలీపట్నం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో బాలాజీ మాట్లాడారు. మచిలీపట్నంలో ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన నగర ప్రజలు ఇబ్బందులను ఎవరు మార్చలేకపోతున్నారని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా మచిలీపట్నం ప్రజలు ప్రతినెల మంచినీటి టాక్సును 30 రోజులకు చెల్లించిన 15 రోజులు మాత్రమే రోజుకు 40 నిమిషాలు మంచినీరు సరఫరా చేస్తూ ప్రజలను ఇబ్బంది పరుస్తున్నారని బాలాజీ తెలియజేశారు. కమిషనర్లు మారిన కలెక్టర్లు మారిన మంచినీటి సమస్యలే గాని రోజు విడిచి రోజు ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు విధించే విద్యుత్ కోతలు మీద గాని ఎవరు చర్య తీసుకోపోటం అధికారుల నిర్లక్ష్యానికి తార్కానమని బాలాజీ అన్నారు. 40 సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే పేర్ని కృష్ణమూర్తి ఏర్పాటుచేసిన తరక టూరు మంచినీటి స్టోరేజ్ ట్యాంక్ నేటి ప్రజలకు అవసరాలు సరిపోవడం లేదని బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో వ్యక్తిగత రాజకీయాలకే సమయం సరిపోతుందని ప్రజల అవసరాలు తీర్చేటువంటి నాయకుడు కరువేయడని బాలాజీ అన్నారు. తరకటూరు సమ్మర్ స్టోరేజ్ నుండి పెదన మచిలీపట్నం రూరల్ ప్రాంతాలకు కూడా నీటి సరఫరా చేయటం వలన మచిలీపట్నం నగర ప్రజలు మంచినీటికి విద్యుత్ కోతకు బలవుతున్నారని బాలాజీ అన్నారు అటు అధికార పార్టీ గానీ ఇటు ప్రతిపక్ష పార్టీ గానీ ప్రజలకు జీవితంలో అవసరమయ్యే మంచినీరు విద్యుత్ కోతపై పెదవి ఇప్పటికపోవడం శోచనీయమని బాలాజీ అన్నారు. బందరు పోర్టు అభివృద్ధి పరచడానికి ముందుగా మచిలీపట్నం ప్రజలకు మంచినీటి సమస్యను తీర్చవలసిన అవసరం ఎంతైనా ఉందని బాలాజీ అన్నారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని గత 15 సంవత్సరాలుగా మచిలీపట్నంలో ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు విధిస్తున్న విద్యుత్ కోతలు తొలగించాలని కార్పొరేషన్ వసూలు చేసే 30 రోజుల మంచినీటి పన్నుకు ప్రజలను 30 రోజులు మంచినీళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు. తక్షణమే మంచినీటి కొరత తీర్చడానికి మచిలీపట్టానికి అదనపు వాటర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటు చేయాలని అందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని బాలాజీ కోరారు.

# 'కాళిదాస్ 2' మూవీ రివ్యూ!



భరత్ హీరోగా 2019లో విడుదలైన 'కాళిదాస్' భారీ విజయాన్ని సాధించింది. ఆ ఏడాది తమిళంలో విడుదలైన హిట్ సినిమాలలో ఒకటిగా నిలిచింది. భరత్ క్రేజ్ ను పెంచిన సినిమాలలో ఇది ఒకటి అనే చెప్పుకోవాలి. ఆ సినిమాకి సీక్వెల్ గా రూపొందినదే 'కాళిదాస్ 2'. మొదటి భాగాన్ని తెరకెక్కించిన సెంథిల్, సీక్వెల్ కి కూడా దర్శకత్వం వహించాడు. ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన విడుదలైన ఈ సినిమా, ఈ నెల 12వ తేదీ నుంచి 'అమెజాన్ ప్రైమ్'లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగులో నిన్నటి నుంచే అందుబాటులోకి వచ్చింది. అది 500 కుటుంబాలకు పైగా నివసించే గేటెడ్ కమ్యూనిటీ. ఆ రోజు రాత్రి అంతా కలిసి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకుంటారు. అయితే గోకుల్ – సంజన దంపతుల కుమార్తె అయిన మూడున్నరేళ్ల పాప 'మిత్ర' కనిపించకుండా పోతుంది. దాంతో పోలీస్ ఆఫీసర్ 'కాళిదాస్' (భరత్) రంగంలోకి దిగుతాడు. సంజన స్నేహితురాలైన 'రూప' (సంగీత మాధవన్ నాయర్) కూడా అదే కమ్యూనిటీలో నివసిస్తూ ఉంటుంది. టీనేజ్ లో ఉన్న కూతురు 'అనన్య'తో కలిసి ఆమె నివసిస్తూ ఉంటుంది. ఆ కమ్యూనిటీకి సంబంధించిన అసోసియేషన్ లో కీలకమైన బాధ్యతలను నిర్వహిస్తున్న కారణంగా, అక్కడి వివరాలను కాళిదాస్ కి అందజేయడంలో 'రూప' ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. కనిపించకుండా పోయిన 'మిత్ర'కి కుక్కపిల్లలు అంటే ఇష్టమని తెలుసుకున్న కాళిదాస్, ఆ వైపు నుంచి కూడా తన ఇన్వెస్టిగేషన్ మొదలు పెడతాడు. ఆ సమయంలోనే ఈ కేసులోకి అసిస్టెంట్ కమిషనర్ వైష్ణవి (భవానిశ్రీ) ఎంటరవుతుంది.'మిత్ర' డెడ్ బాడీ ఆ కమ్యూనిటీకి సమీపంలో దొరుకుతుంది. ఈ కేసు విషయంలో తలెత్తిన సందేహాలు, 'స్టీఫెన్' (అజయ్ కార్తీ) దిశగా వెళతాయి. గతంలో అతనిపై ఒక రేప్ కేసు .. 'మర్ఫీ' ముఠాకి చెందిన ఒక వ్యక్తి మర్డర్ కేసు ఉండటంతో అతణ్ణి అదుపులోకి తీసుకుంటారు. అయితే లాయర్ నటరాజన్(ప్రకాశ్ రాజ్) వచ్చి, తన జూనియర్ అయిన స్టీఫెన్ కి ఎలాంటి పాపం తెలియదని చెప్పి తీసుకుని వెళతాడు. అప్పుడు 'కాళిదాస్' ఏం చేస్తాడు? 'మిత్ర' మరణానికి కారకులు ఎవరు? 'మర్ఫీ' ముఠాతో స్టీఫెన్ కి ఉన్న సంబంధం ఏమిటి? అనేది మిగతా కథ.గేటెడ్ కమ్యూనిటీకి సంబంధించి మిస్సింగ్ కేసుగా నమోదై, ఆ తరువాత మర్డర్ కేసుగా మారిన ఒక క్రైమ్ థ్రిల్లర్ ఇది. 'మర్ఫీ' ముఠాకి సంబంధించిన ఉసక్తుల మర్డర్ తో ఈ కథ మొదలవుతుంది.

ఆ తరువాత ఒక గేటెడ్ కమ్యూనిటీని నుంచి మూడున్నరేళ్ల పాప మిస్సవ్వడంతో ఈ కథ నెక్స్ట్ లెవెల్ కి వెళుతుంది. అనుమానితుడికి అండగా పెద్ద లాయర్ నిలబడటం ఆడియన్స్ లో మరింత ఆసక్తిని పెంచుతుంది. ఒక అంశంతో మరో అంశానికి ముడిపెడుతూ దర్శకుడు ఈ కథను అల్లుకున్న విధానం ఉత్కంఠను పెంచుతుంది. తెరపై పాప మిస్సింగ్ కేసుకు సంబంధించిన ఇన్వెస్టిగేషన్ నడుస్తూ ఉంటుంది. ఆడియన్స్ కి ఆయా పాత్రలపై అనుమానాన్ని కలిగిస్తూనే దర్శకుడు ఈ కథను గేటెడ్ కమ్యూనిటీలో తిప్పుతూ ఉంటాడు. అయితే జరుగుతున్న తతంగాన్ని చూస్తున్న ప్రేక్షకులకు, అసలు అంతకుముందు ఏం జరిగి ఉంటుందనే ఒక కుతూహలం పెరిగిపోతూ ఉంటుంది. మర్ఫీ ముఠా హత్యల విషయంలో అనుమానితుడు .. పాప మర్డర్ కేసులో అనుమానితుడు ఒక్కడే కావడం, అతను ఆ పాప ఇంటిపైనే పూర్తి ఫోకస్ పెట్టడం .. అతనే నేరస్థుడని పోలీసులు భావిస్తూ ఉంటే, ఆలా అయ్యుండే అవకాశమే లేదని ఒక ప్రముఖ లాయర్ సపోర్టు చేయడం .. ఇలా అన్ని వైపుల నుంచి ఆడియన్స్ లో ఆత్రుతను కలిగిస్తూ వెళతాయి. సస్పెన్స్ తో కూడిన క్రైమ్ థ్రిల్లర్లు ఎప్పుడూ కూడా ప్రేక్షకుల అంచనాలకు అందకుండా ముందుకు వెళ్లినప్పుడే అవి ఎక్కువగా సక్సెస్ అవుతూ ఉంటాయి. ఈ సినిమా హిట్ కావడానికి కారణం కూడా అదేనని అనుకోవాలి. దర్శకుడు రివీల్ చేసేంతవరకూ ఆడియన్స్ లో చాలామంది ఏం జరిగి ఉంటుందనేది ఊహించలేరు. హత్యలు .. అందుకు గల కారణాలను గెస్ చేయలేరు. ముగింపు దగ్గర పడుతున్నా కొద్దీ పలకరించే ట్విస్టులు థ్రిల్ కలిగిస్తాయి.కాళిదాస్ పాత్రలో భరత్ మెప్పించాడు. సంగీత మాధవన్ నాయర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణ అనుకోవాలి. స్టీఫెన్ కార్తీ నటన కూడా బాగుంది. ప్రకాశ్ రాజ్ కనిపించేది తక్కువసేపే అయినా, తనదైన ప్రభావం చూపించారు. లొకేషన్స్ న తెరపైకి తీసుకురావడంలో సురేశ్ బాల కెమెరా పనితనం నచ్చుతుంది.

సామ్ సీఎస్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాను నిలబెట్టేసిందని చెప్పాలి. భువన్ శ్రీనివాసన్ ఎడిటింగ్ వర్క్ చాలా నీట్ గా అనిపిస్తుంది. ఫలానావారే నేరం చేసి ఉంటారనే ఒక విషయాన్ని ముందుగానే మైండులో ఫిక్స్ చేసుకుని ఇన్వెస్టిగేషన్ చేయకూడదు. ఇన్వెస్టిగేషన్ పూర్తికాకముందే ఒక నిర్ధారణకు రాకూడదు. పోలీస్ అధికారుల మధ్య ఉండే ఇగో ఫీలింగ్స్ కారణంగా కూడా ఒక్కో సారి ఆధారాలు జారిపోతూ ఉంటాయి .. అసలైన నేరస్థులు తప్పించుకుంటూ ఉంటారు అనే ఒక సందేశాన్ని కూడా ఇచ్చిన సినిమా ఇది.

## ఆ వివాదం నాలో మార్పు తెచ్చింది

### లోకజ్ఞానం పెంచుకున్నా: నిత్యా మీనన్



తన కెరీర్ ప్రారంభంలో ఒక హీరో గురించి అడిగిన ప్రశ్న, ఆ తర్వాత తనను ఇబ్బంది పెట్టిందని, దీంతో తాను లౌక్యంగా మాట్లాడడం నేర్చుకున్నానని ప్రముఖ సినీ నటి నిత్యామీనన్ అన్నారు. ఆమె కెరీర్ ప్రారంభంలో ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, "ప్రభాస్ ఎవరు?" అని రిప్లయ్ ఇవ్వడం అప్పట్లో చర్చకు దారి తీసింది. ఈ అంశంపై ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె స్పందించారు. ఆ సమయంలో తాను చాలా అమాయకంగా ఉండేదానని, ఒక్క మాటను పట్టుకుని రాద్ధాంతం చేయడం తనను చాలా ఇబ్బందికి గురిచేసిందని అన్నారు. తన నిజాయతీని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది ఈ విషయాన్ని పెద్దది చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘటన తర్వాత అందరి దగ్గర నిజాయతీగా ఉండడం పనికిరాదన్న విషయం అర్థమైందని వెల్లడించారు. కొన్నిసార్లు తెలివిగా మాట్లాడటం అవసరమని తాను తెలుసుకున్నానని అన్నారు. ప్రతి ఒక్కరు తన నిజాయతీకి అర్హులు కారని అర్థమైందని ఆమె పేర్కొన్నారు. ఆ తర్వాత తాను లోకజ్ఞానాన్ని పెంచుకున్నానని అన్నారు. నాడు ప్రభాస్ అంశం కారణంగా తాను ఎంతో ఇబ్బందిపడ్డానని వాపోయారు. దాదాపు రెండు సంవత్సరాల పాటు సినిమాలకు దూరంగా ఉండి, తనను తాను తెలుసుకోవడానికి ప్రయత్నించానని తెలిపారు. ఆ సమయంలో కొన్ని ఫేక్ ఫొటోలు సృష్టించి తనను మానసికంగా కృంగదీసే ప్రయత్నం చేశారని అన్నారు. ఇలాంటి ఘటనలు తనకు జీవితంలో ఎంతో నేర్పాయని, అప్పటి నుంచి తాను మనుషులను అంచనా వేయడంలో చాలా మారిపోయానని వెల్లడించారు.

## 'పెద్ది' మూవీ నుంచి రామ్ బుజ్జిగా దివ్యేందు శర్మ ఫస్ట్ లుక్ రిలీజ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన మచ్ అవైటెడ్ రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'తో బాక్సాఫీస్ తుఫాన్ సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్సెస్‌లో చరణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచాయి. ఇప్పుడు ఈ చిత్రానికి పాన్ ఇండియా స్థాయిలో మ్యాసీవ్ ప్రమోషన్స్ ప్రారంభమవుతున్నాయి.బుచ్చిబాబు సానా దర్శకత్వంలో నిర్మాత వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై 'పెద్ది'ని భారతీయ సినిమాకు కొత్త అనుభూతిని ఇచ్చే విజువల్ స్పెక్టకిల్‌గా రూపొందించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు.ఈలోగా మేకర్స్ మరో సర్ప్రైజ్ ఇచ్చారు. ఈ చిత్రంలో మిర్జాపూర్ ఫేమ్ దివ్యేందు శర్మ పోషిస్తున్న పవర్‌ఫుల్ పాత్ర 'రామ్ బుజ్జి'ని పరిచయం చేస్తూ వీడియో రిలీజ్ చేశారు. క్రికెట్ మైదానంలో రామ్ బుజ్జి ఎంట్రీ ఇచ్చిన తీరు, అతని బాడీ లాంగ్వేజ్, రగ్గడ్ యాటిట్యూడ్ పాత్రలోని ఇంటెన్సిటీని బలంగా చూపించాయి.దివ్యేందు శర్మ స్క్రీన్ ప్రెజెన్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కలిసి వీడియోకి మాస్ వైబ్ తీసుకొచ్చాయి. దీంతో 'రామ్ బుజ్జి' పాత్ర సినిమా కథలో ఎంత కీలకంగా ఉండబోతోందోనన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మరింత పెరిగింది.ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయబోతున్నాయి.నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి ఎడిటింగ్ నిర్వహిస్తున్న ఈ భారీ చిత్రానికి ఇప్పటికే ఫుల్ ఎడిట్ లాక్ అయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. 'పెద్ది' జూన్ 4, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, జూన్ 3న ప్రీమియర్స్ ప్రారంభం కానున్నాయి.తారాగణం: రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు

## 'నాగబంధం' నుంచి లీలావతిగా అనసూయ భరద్వాజ్ ఫస్ట్ లుక్



అభిషేక్ నామా దర్శకత్వంలో, విరాట్ కర్ణా నటించిన 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' చిత్రం జూలై 3న థియేటర్లలో ఘనంగా విడుదల కాబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. ప్రతీ అప్‌డేట్‌తో ఈ చిత్రంపై బజ్ నెక్స్ట్ లెవల్ కి చేరుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, గ్లింప్స్, సాంగ్స్ సినిమాపై మ్యాసీవ్ బజ్ క్రియేట్ చేశాయి.తాజాగా మేకర్స్ 'నాగబంధం' సినిమా నుంచి అనసూయ భరద్వాజ్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. 'లీలావతి' పాత్రలో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, మిస్టీరియస్‌గా కనిపిస్తోంది.సంప్రదాయ తెలుపు చీరలో, ట్రైబల్ జ్యువెలరీతో అనసూయ కనిపించిన తీరు పాత్రలోని తీవ్రతను ప్రతిబింబిస్తోంది. లీలావతి పాత్ర కథలో ఎంతో కీలకంగా ఉండబోతోందనే ఫీల్ ఈ పోస్టర్‌తోనే స్పష్టమవుతోంది.ఈ సినిమాలో నభా నటేష్, ఐశ్వర్యా మీనన్, రిషబ్ సాహ్నీ, జగపతి బాబు, గరుడ రామ్, మహేష్ మాంజ్రేకర్, జయప్రకాశ్, మురళీ శర్మ, బి.ఎస్. అవినాష్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ నిర్మాణంలో వస్తున్న 'నాగబంధం' పౌరాణికం, చరిత్ర, యాక్షన్ అంశాల కలయికగా రూపొందుతోంది. పాన్ ఇండియా స్థాయిలో 'నాగబంధం' చిత్రం జూలై 3న విడుదల కానుంది.

## మిస్టరీ ప్రధానంగా మేము కాప్‌లం



నాగబాబు ప్రధాన పాత్రలో నటించిన వెబ్‌సిరీస్ 'మేము 'కాప్'లం'. ప్రదీప్ మద్దాలి దర్శకుడు. గెటప్ శ్రీను, రవితేజ నన్నిమల కీలక పాత్రధారులు. రా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బి.వి.ఎస్.రవి నిర్మించారు. ఈ నెల 22 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది.గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. మహాదేవపట్నం అనే పల్లెటూరి నేపథ్యంలో సలార్‌రాజు అనే కోడిపుంజు ఆచూకీ తెలుసుకునే ప్రయత్నంలో కామెడీ, మిస్టరీ ప్రధానంగా ట్రైలర్ ఆకట్టుకుంది. గ్రామీణ జీవితం, అక్కడి స్థానిక రాజకీయాలు, కోడిపుంజు మిస్సింగ్ మిస్టరీ వంటి అంశాలతో ఆసక్తిని రేకెత్తించింది. ఈ సిరీస్‌కు సంగీతం: సాకేత్ కోమందూరి, కథ: శోభన్ చిట్టిప్రోలు, దర్శకత్వం: ప్రదీప్ మద్దాలి.

## పోస్ట్ ప్రొడక్షన్ లో 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్' మూవీ



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, పవర్ హౌస్ పెర్ఫార్మర్ విజయ్ సేతుపతి మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా మూవీ 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్'. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి మోహన్ పిక్చర్స్ జెబి నారాయణరావు కొండ్రోల్లాతో కలిసి నిర్మిస్తున్నారు.షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్, రీ-రికార్డింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలలో అద్భుతమైన సంగీతాన్ని అందించిన జాతీయ అవార్డు గ్రహీత హర్షవర్ధన్ రామేశ్వర్, 'స్లమ్ డాగ్' 33 టెంపుల్ రోడ్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.దర్శకుడు పూరి జగన్నాథ్ మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి రికార్డింగ్ స్టూడియోలో కూర్చొని బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పనులను పర్యవేక్షిస్తున్నారు. మేకర్స్ రిలీజ్ చేసిన ఫోటో సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది.పూరి మార్క్ ఇంటెన్స్ ఎమోషన్స్, రా యాక్షన్‌కు తగ్గట్టుగా మ్యూజిక్ కూడా పవర్‌ఫుల్‌గా ఉండబోతుంది. ఇప్పటికే ఈ ఎక్స్‌ప్లోసివ్ కాంబోపై భారీ అంచనాలు నెలకొనగా, మేకర్స్ త్వరలోనే మరిన్ని స్ట్రైకింగ్ అప్‌డేట్స్ ఇవ్వబోతున్నారు.ఈ సినిమాలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, టబు కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ లు హ్యూమరస్ పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఐదు భాషలలో గ్రాండ్ పాన్-ఇండియా రిలీజ్ కానుంది. తారాగణం: విజయ్ సేతుపతి, సంయుక్త, టబు, విజయ్ కుమార్

## "స్పైడర్-మ్యాన్: బ్రాండ్ న్యూ డే" కొత్త పోస్టర్ విడుదల




హాలీవుడ్ సూపర్ హీరో ఫ్రాంచైజ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం స్పైడర్ -మన్ : బ్రాండ్ న్యూ డే నుండి కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించగా, ఇప్పుడు ఈ కొత్త పోస్టర్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ చిత్రం 2026 జూలై 31న ఇండియా లో ఇంగ్లీష్, హిందీ, తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.కొత్త పోస్టర్‌లో టామ్ హోలాండ్ పోషిస్తున్న పీటర్ పార్కర్ తన హూడీ కింద స్పైడర్-మ్యాన్ సూట్‌ను దాచుకుని కనిపిస్తున్నాడు. "ప్రపంచం పీటర్ పార్కర్‌ను మర్చిపోయినా? అతడు తన బాధ్యతను మాత్రం మర్చిపోలేదు" అనే భావాన్ని ఈ పోస్టర్ బలంగా ప్రతిబింబిస్తోంది. తన నగరాన్ని రక్షించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉన్న స్పైడర్-మ్యాన్ మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు వస్తున్నాడని ఈ పోస్టర్ సూచిస్తోంది.

స్పైడర్ మ్యాన్ – నో వే హోమ్ ఘన విజయానికి నాలుగేళ్ల తర్వాత, ఈ చిత్రం పీటర్ పార్కర్ జీవితంలో కొత్త అధ్యాయాన్ని చూపించనుంది. ప్రపంచం తనను గుర్తించని పరిస్థితుల్లో ఒంటరిగా జీవిస్తున్న పీటర్, న్యూయార్క్ నగరాన్ని రక్షించడమే తన ధ్యేయంగా మారుతుంది. కానీ కొత్త నేరాల పరంపరతో పాటు అతని జీవితాన్ని కుదిపేసే శక్తివంతమైన శత్రువు రంగంలోకి దిగడంతో కథ మరింత ఉత్కంఠభరితంగా సాగనుంది.సోనీ పిక్చర్స్ సంస్థ ఇండియా ? ఈ చిత్రాన్ని భారతదేశవ్యాప్తంగా అన్ని ప్రీమియం ఫార్మాట్లలో విడుదల చేయనుంది.

## రైతులు విచక్షణారహితంగా యూరియా వాడొద్దు

**- సేంద్రియ వ్యవసాయంతో ఖర్చులు తగ్గించి అధిక లాభాలు పొందాలి**

**- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం**



బోయినిపల్లి (ప్రశ్న2 న్యూస్) రాజన్5సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక విధానాలు, మేలైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించి అధిక దిగుబడులతో మంచి ఆదాయం పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.దేశాయిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ జె. సురేష్, డాక్టర్ ఎం. శ్రీజ, మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగులో యూరియా వినియోగాన్ని అవసరానికి మించి చేయవద్దని సూచించారు. నేల పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వినియోగించాలని, విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల నేల సారం తగ్గడంతో పాటు నీరు కూడా కలుషితమవుతుందని హెచ్చరించారు.సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను పొందవచ్చని తెలిపారు. వరి పంటతో పాటు చిరుధాన్యాలు, జొన్న, సజ్జ, పప్పుధాన్యాలు అయిన మినుము, పెసర, అలాగే నూనె గింజల పంటలైన పొద్దుతిరుగుడు, వేరుశనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి – శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రజిత, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు బి. అనిల్, పి. శ్రీధర్, అభ్యుదయ రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం నిల్వ ప్రక్రియ సక్రమంగా చేపట్టాలి


**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని, ధాన్యం దెబ్బతినకుండా నిల్వ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,తూప్రాన్ మండలం అల్లాపూర్ గ్రామంలోని నవ దుర్గా రైస్ మిల్లు అన్లోడింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, ప్రత్యేక అధికారి జడ్పీ సీఈఓ ఎల్లయ్య తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, మిల్లర్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో మరుగుదొడ్ల నిర్మాణం

**విఎన్ఆర్ విజేఐఈటీ 'స్ట్రీట్ కాజ్' విద్యార్థుల సహాయం**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) సమాజ సేవలో విద్యార్థులు సైతం తమవంతు బాధ్యతను చాటుకుంటున్నారు. మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలోని 3వ అంగన్వాడీ కేంద్రంలో ప్రాథమిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా విఎన్ఆర్ విజేఐఈటీ స్ట్రీట్ కాజ్ బృందం ప్రాజెక్ట్ విద్యాసేతును విజయవంతంగా నిర్వహించింది. రూ.90 వేలతో అంగన్వాడీ కేంద్రంలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టి విద్యార్థులు తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లలకు పారిశుధ్యం మరియు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల ప్రయత్నాలు సమాజంలో అర్థవంతమైన మార్పును తీసుకురాగలవని నిరూపించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన విఎన్ఆర్ విజేఐఈటీ యాజమాన్యానికి, వాలంటీర్లకు మరియు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సేవా మార్గంలో తమ కళాశాలకు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని వారు ఈ సందర్భంగా వెల్లడించారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతగా ఇలాంటి నిర్మాణాత్మక పనులు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ప్రెసిడెంట్ చరిత్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ గ్రీష్మ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రిషికలతో పాటు అభిరామ్, అక్షర, స్నేహిత్, వీర పాల్గొనగా రామన్నగరి రాఘవేంద్ర గౌడ్, రామన్నగరి మణికంఠ గౌడ్, ప్రమోద్ వెల్లూరి, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# రైతును రాజు చేస్తామన్న ప్రభుత్వం మాటలకే పరిమితం

**- ఐకేపీ సెంటర్లలో రైతుల ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలి- బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో ఐకేపీ సెంటర్లను శుక్రవారం బీజేపీ పట్టణ శాఖ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ రైతును రాజు చేస్తామని ప్రభుత్వం మాటల్లో మాత్రమే చెబుతోందని, కానీ రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.మొన్నటి వరకు రైస్ మిల్లుల సందర్శన పేరుతో లారీలు సిద్ధంగా ఉంచామని అధికారులు, స్థానిక శాసనసభ్యులు పత్రికా ప్రకటనలు ఇచ్చారని, అయితే గత 15 రోజులుగా రైతులు ఐకేపీ సెంటర్ల వద్ద వడ్లు ఆరబోసుకుంటూ ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే సరిపడా లారీలు, కూలీలను ఏర్పాటు చేసి వడ్ల లోడింగ్ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ కోసం నిలిచిపోయిన లారీలను త్వరగా ఖాళీ చేయించి రైతులకు ఉపశమనం కల్పించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు రేగుల శ్రీకాంత్, రేగుల మల్లికార్జున్, కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే లారీలు ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 234 ఐకేపీ సెంటర్లు ప్రారంభించామని చెప్పడం ఫోటోలకు పోజుల వరకే పరిమితమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ తోపాటు గుడిసె మనోజ్, పిన్నింటి హన్మాండ్లు,ఆకుల దాము, అన్నం నరసయ్య, రేనికింద అశోక్, వాసం మల్లేశం, బుర్ర మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు**

**- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. జిల్లా పోలీసు అధికారులతో కలిసి అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులు, మిస్సింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూ (చీదీఔ), ఎస్సీ/ఎస్టీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసు స్థితిగతులను తెలుసుకుని పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో వేగం పెంచడంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ చేసి త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, సున్నితమైన ఎస్సీ/ఎస్టీ కేసుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. "విసిబుల్ పోలీసింగ్ చేయాలి.. ఫోటో పోలీసింగ్ కాదు" అని ఎస్పీ అధికారులకు సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా క్షేత్రస్థాయిలో కనిపించే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు.నేరాల నివారణలో భాగంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధుల్లో నేరాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవాలని, బాధితుల సమస్యలను ఓపికగా విని వారికి అండగా నిలవాలని సూచించారు. ప్రజల విశ్వాసం పెంపొందించేలా పోలీసులు విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు జార్జ్, వెంకట రాజా గౌడ్, మహేష్, , రేణుక రెడ్డి, జాన్ రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు, జిల్లా ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా ఆయన అభిమానులు, అనుచరులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల ఆధ్యాత్మిక మధుసూదన్ రెడ్డి క్షేమంగా,ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో అభిమానులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని పలుచోట్ల కార్యక్రమాలు చేపట్టారు.పోయింది అధికారమే, అభిమానం కాదు ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా కేక్ కటింగ్ అభిమానుల మధ్య మధుసూదన్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఆయనకు గజమాలలతో సత్కరించి, బాణసంచా కాల్చి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.ప్రజాభిమానం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మధుసూదన్ రెడ్డికి ఉన్న ప్రజాదరణ ఈ వేడుకల ద్వారా మరోసారి స్పష్టమైంది. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి భారీగా తరలివచ్చిన నాయ, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు. ప్రజల మనిషిగా నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే నాయకుడిగా బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఈ జన్మదినం మరిన్ని విజయాలను చేకూర్చాలని ఆశిస్తున్నారు ప్రజలు స్థానిక అనుచరులు వ్యాఖ్యలు. అంబరాన్ని అంటిన మాజీ శాసనసభ్యులు జన్మదిన సంబరాలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆశీర్వదించిన ప్రజలు,వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఎం.ఎల్.సి సిపాయి సుబ్రమణ్యం మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ పట్టణ ప్రముఖులు, ప్రజలు,కార్యకర్తలు, నాయకులు ఎక్స్ ఎమ్మెల్యే ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఈరోజు ఉదయం మొదటగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ అర్ధనారీశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని తన పుట్టినరోజు సందర్భంగా సతీ సమేతంగా దర్శించుకున్నారు.

అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు అలాగే తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడానికి విచ్చేసిన అందరికీ భోజన ఏర్పాట్లు చేసి అనంతరం వారితో కలిసి భోజనం చేశారు ఎక్స్ ఎమ్మెల్యే. మాజీ శాసనసభ్యుల వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరూ తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, పగడాల రాజు, సిద్దాగుంట సుధాకర్ రెడ్డి, తిరుమలరెడ్డి, ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ నిర్మలమ్మ,జడ్పిటిసి సంధ్యారాణి, గున్నేరీ కిషోర్ రెడ్డి, కూనాటి రమణయ్య యాదవ్, బర్రి సుదర్శన్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ భాష,ఉత్తరాజి శరవణ కుమార్, మున్నా రాయల్, కంట ఉదయ్ కుమార్,జై శ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్ గోరా,మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు గంగారి రమేష్, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి,నగేష్ తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కె ఎల్ ఆర్ వెంచర్‌లో అక్రమ పాన్, చాయ్ డబ్బాలు తొలగింపు

## హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ సర్కిల్ పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్ల రోడ్డును ఆక్రమించుకొని వెలిసిన అక్రమ చాయ్, పాన్ డబ్బాలను తొలగించారు. కేఎల్ఆర్ వెంచర్ లోని శివాజీ విగ్రహం వద్ద రోడ్డును ఆక్రమించుకొని పలు చాయ్, పాన్ డబ్బాలు వెలిశాయి. దీంతో రోడ్డు ఇరుకుగా మారడం ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగుతుండడంతో మేడ్చల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది జెసిబి సహాయంతో తొలగించారు.

రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ పాన్, చాయ్ డబ్బాలు తొలగి తొలగిపోవడంతో ఆ ప్రాంతం విశాలంగా మారి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోవడంతో స్థానికులు మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాట్లాడుతూ ఎవరు రోడ్డును ఆక్రమించుకొని చాయ్ పాన్ డబ్బాలను పెట్టవద్దని హెచ్చరించారు.

# ఇదేం పనయ్యా.. సుభిషి

- ఫిబ్రవరితో ముగిసిన రోడ్డు కటింగ్ అనుమతులు.
- పాత అనుమతులతో రోడ్డు కటింగ్ లు
- యదేచ్ఛగా రోడ్డు ధ్వంసం చేస్తున్న సుభిషి ఫారెస్ట్ ఎడ్జ్ విల్లా నిర్వాహకులు
- అడ్డుకున్న ట్రాఫిక్ పోలీసులు: జెసిబి సీజ్






మేడ్చల్( ప్రశ్న న్యూస్) పలు విల్లా యజమానులు పెట్రేగిపోతున్నారు. మిషన్ భగీరథ మంచినీటి పైప్ లైన్ కోసం నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారి కటింగ్ కోసం చేస్తూ వాహనదారులను సుభిషి ఫారెస్ట్ ఎడ్జ్ విల్లా నిర్వహకులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిబంధనలను అతిక్రమించి ప్రధాన రహదారిని కటింగ్ చేస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తుండడంతో మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు కటింగ్ పనులను అడ్డుకొని జెసిబి ని సీజ్ చేశారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్లో సుభిషి ఫారెస్ట్ ఎడ్జ్ విల్లా యజమానులపై ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేశారు ఆర్ అండ్ బి అధికారుల వద్ద నుండి తీసుకున్న అనుమతులు గడువు ముగిసిన పాత అనుమతులతో రోడ్డును తవ్వుతూ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**వివరాలు ఇలా ఉన్నాయి**

మేడ్చల్ సర్కిల్ పరిధి కిష్టాపూర్, పూడూరు డివిజన్ పరిధిలోసుభిషి ఫారెస్ట్ ఎడ్జ్ విల్లా పేరుతో విల్లాలను నిర్మిస్తున్నారు. విల్లాల కు మిషన్ భగీరథ నీటిని కోసం పైప్ లైన్ వేసుకునేందుకు ఆర్ అండ్ బి శాఖ అనుమతులు పొందారు. దీనికి ఆర్ అండ్ బి శాఖ అనుమతులను సైతం ఇచ్చింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా ఈ అనుమతులు 2026 ఫిబ్రవరి 12 కు గడువు ముగిసింది. గడువులోగా రోడ్డు కటింగ్ చేయని సుభిషి ఫారెస్ట్ ఎడ్జ్ విల్లా యజమానులు గడువు ముగిసిన అనంతరం పాత అనుమతులతో ప్రధాన రహదారిని కటింగ్ చేస్తూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నారు. దీనివల్ల ఇక్కడ తీవ్రంగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**గడువు ముగిసిన తర్వాత మళ్లీ అనుమతులు తీసుకోవాలి**

ప్రధాన రోడ్డు కటింగ్ కోసం తీసుకున్న గడువు పూర్తయిన పక్షంలో మళ్లీ ఆర్ అండ్ బి అధికారుల నుండి అనుమతులు తీసుకున్న తర్వాతనే ప్రధాన రోడ్డు ను కట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ అలా కాకుండా 2026 ఫిబ్రవరి 12 నాటికి పూర్తయిన అనుమతులతోనే రోడ్డును కట్ చేసి పైపులైన్లను వేసుకుంటూ వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పాత అనుమతులతో రోడ్డు కట్ చేయడం మే కాకుండా ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇవ్వకుండా రోడ్డును కట్ చేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అసలే వేసవికాలం మండుతున్న ఎండల లో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అయి వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్ల వాహనదాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేయడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారిని కట్ చేస్తున్న జెసిబి ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సుభిషి ఫారెస్ట్ ఎడ్జ్ విల్లా యజమానులపై ట్రాఫిక్ పోలీసులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# గ్రేటర్ ఎఫెక్ట్.. ధరల పెంపు, బీజేపీకి ఇబ్బందా.?

## - ఈసారి ఎన్నిసీట్లు వస్తాయో.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరల పెంపుదల తెలంగాణ బీజేపీకి ఇబ్బందికరంగా మారనుంది. త్వరలోనే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈసారి 300 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. గత ఎన్నికల్లో నలభైకి పైగా స్థానాలను గెలుచుకుంది. కానీ ఈసారి ఆ పరిస్థితి ఉండే అవకాశం లేదు. అయితే ఈ సమయంలో పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడంతో ఈ ప్రభావం ఎన్నికలపై పడుతుందన్న ఆందోళన బీజేపీ నేతల్లో వ్యక్తమవుతుంది. లీటర్ పెట్రోలు, డీజిల్ పై 3.04 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ లో పెట్రోలు లీటర్ పెట్రోలు ధర 110.88, లీటరు డీజిల్ ధర 98.96 రూపాయలకు చేరుకుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో ఇది భారమనే చెప్పాలి.

**- పేద, మధ్యతరగతి ప్రజలపై**

ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలపై ఈ పెట్రోలు, డీజిల్ ధరల భారం పెనుమార్పులు తేనుంది. నిత్యావసరాల ధరలు పెరగడమే కాకుండా కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశముంది. దాదాపు అన్ని ధరలు పెరగనున్నాయి. బియ్యం నుంచి ఉప్పు వరకూ అన్ని ధరలు పెరిగితే అది సామాన్యుడి అసహనానికి కారణమవుతుంది. ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలు పెంచారన్న అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. ఎన్ని పొదుపు సూత్రాలు, మంత్రాలు చెప్పినా ప్రజలకు తమ జేబుల్లో నుంచి డబ్బులు పోతే మాత్రం ఊరికే ఉండరు. తమ అసంతృప్తిని ఓటు రూపంలో ఖచ్చితంగా వెళ్లగక్కుతారన్న ఆందోళన కమలం పార్టీ నేతల్లో కనిపిస్తుంది.

**- ఈ ధరలు పెరుగుదలతో**

ఈ ధరలు పెరుగుదలతో బీజేపీ విజయానికి అడ్డుకట్ట వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు వెళ్లే అవకాశాలున్నాయి. అర్ధరాత్రి నెల మధ్యలో పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడంతో పాటు గ్యాస్ సిలిండర్ ధర కూడా ఇటీవల అరవై రూపాయలు పెరగడంతో ఆ ప్రభావం తమ పార్టీపై పడుతుందేమోనన్న భయం బీజేపీ నేతలకు పట్టుకుంది. మెట్రో నగరం కావడంతో ఎక్కువ మంది పెరిగిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ఓటెత్తే అవకాశముందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం బీజేపీ ఆశలకు గండి కొట్టినట్లయిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# సీఎం కావాలని పార్టీ పెట్టలేదు

**- జనసేన కార్యకర్తలతో పవన్ కళ్యాణ్ ఆత్మీయ సమావేశం**

**- ఆరోగ్యం గురించి కీలక వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ - తమిళనాడులో విజయ్ గెలుపుపైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్**

అమరావతి (ప్రశ్న న్యూస్) జనసేన కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన ఉద్యమి సభ్యత్వాల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన "జనసేన సాధక్"లతో మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పవన్ కళ్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తన అనారోగ్యానికి కారణాలను వెల్లడించారు. తనకు కరోనా సోకటంతో పాటుగా ఎన్నికలకు ఏడాది ముందు నుంచీ దుమ్ము, ధూళిలో తిరగడం వలన లంగ్ ఇన్ఫెక్షన్ అయ్యిందని పవన్ కళ్యాణ్ వివరించారు. అది అలాగే ఉండిపోయిందని, సైనస్ సమస్య కూడా తీవ్రమైందన్నారు. ఓ రోజు కంటి చూపులో కూడా తేడా వచ్చిందని.. అందుకే అన్ని కార్యక్రమాలు వదిలేసి హైదరాబాద్ వచ్చేసినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు.

హైదరాబాద్‌లో డాక్టర్లు పరీక్షలు చేస్తే రెండు భుజాల మధ్యన టేర్ వచ్చినట్లు తేలిందన్నారు. అయితే ట్రైనింగ్ ఉండటం వలన తన శరీరం అన్నింటిని తట్టుకోగలదని తెలిపారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగానే ఉందని అభిమానుల ప్రార్థనలు, దీవెనలతో కోలుకున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి పదవిపై పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాతికేళ్లుగా తనలో రగిలిన ఆలోచనే జనసేన పార్టీగా అభివర్ణించిన పవన్ కళ్యాణ్.. సీఎం కావాలని తాను పార్టీ పెట్టలేదన్నారు. అలాగే తమిళనాడు టీవీకే విజయ్ గెలుపుపైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "పక్క రాష్ట్రంలో ఓ వ్యక్తి పార్టీ పెట్టి విజయం సాధించి, ముఖ్యమంత్రి కాగానే మన ఆంధ్రప్రదేశ్‌లో మీరు కూడా అలా చేసి ఉండాల్సిందని నాకు చాలా మంది మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఊర్లో పెళ్లికి అదేదో హడావిడి అన్నట్లుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు వేరు, 2019లో ఒంటరిగా పోటీ చేస్తే రెండుచోట్లా ఓడించారు. ఆ రోజు ఎవరైనా నిలబడ్డారా అంటే అందరూ పారిపోయారు. పదవి నాకు ప్రధానం కాదు. 2014లో నేను ఎన్డీఏలో ఉన్నప్పుడు మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేయాల్సి ఉండేది. కానీ పోటీ చేయలేదు. పార్టీ నిర్మాణం గురించి ఆలోచించా" అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.




## మేరు కులస్థుల భూమి లో ప్రవేట్ వ్యక్తులు నిర్మించిన ఇళ్లు కూల్చివేత



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) మేరు (దర్జీ) కుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు కబ్జాకు పాల్పడి అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లు ను కూల్చివేశారు. శామీర్ పేట్ తహసిల్దార్ ఆదేశాల మేరకు శామీర్ పేట్ ఆర్ఐ రాఘవ్ ఆధ్వర్యంలో శామీర్ పేట్ మండల అధికారులు శుక్రవారం కూల్చివేశారు. బాధితుల వివరాల ప్రకారం 2023 లో గత ప్రభుత్వం శామీర్ పేట్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 79 లో 500 గజాల భూమిని మేరు (దర్జీ) కులస్తుల అభివృద్ధి కోసం కేటాయించారు. కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఇట్టి స్థలాన్ని కబ్జా చేయడంతో మా స్థలం మాకు దక్కేలా చూడాలని ప్రజావాణి, శామీర్ పేట్ తహసిల్దార్, జిహెచ్ఎంసి కీసర సర్కిల్ కార్యాలయంలో బాధితులు ఫిర్యాదు లు చేశారు. బాధితుల ఫిర్యాదు ల మేరకు అధికారులు స్పందించి అక్రమార్కుల నుండి మేరు కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడినందుకు మేరు (దర్జీ) కులస్థుల హర్షం వ్యక్తం చేశారు. కుల సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను కబ్జాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ హెచ్చరించారు.

# పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లు

- పెట్రోల్ పై 3.39 పైసలు
- డీజిల్ పై 3.36 పైసలు పెరుగుదల
- హైదరాబాదులో లీటర్ పెట్రోల్ కు 110.78 పైసలు లీటర్ డీజిల్ కు 98.90 పైసలు
- వాహనదారులపై అదనపు భారం
- లబోదిబోమంటున్న వాహనదారులు




హైదరాబాద్(ప్రశ్న న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా వాహనదారులకు ఆయిల్ కంపెనీలు షాక్ ఇచ్చాయి. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి వాహనదారుల నడ్డి విరిచాయి. అంతర్జాతీయ మార్కెట్లో చమరు ధరలు పెరగడంతో దేశచమరు కంపెనీలు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. చమరు కంపెనీలు పెంచిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చాయి. పెట్రోల్, డీజిల్ పై 3 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ప్రస్తుతం హైదరాబాదులో లీటర్ పెట్రోలు పై 3.39 పైసలు లీటర్ డీజిల్ పై 3.36 పైసలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో హైదరాబాద్లో లీటర్ పెట్రోల్ కు 110.78 పైసలు కాగా, డీజిల్ లీటర్ కు 98.90 పైసల్ కు పెరిగింది. ఇంధన ధరలు పెరగడంతో వాహనదారుల పై అదనపు భారం పడనుంది. పెరిగిన ధరల ను చూసి వాన దారులు లబోదిబోమంటున్నారు. ఇంధన ధరలు పెరగడంతో దీని ప్రభావం ఇతర పస్తులపై పడనుందని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.

# 10 కి మీ సైకిల్ తొక్కిన మంత్రి నిమ్మల

- విజయవాడ క్యాంప్ ఆఫీస్ నుండి సిఎం క్యాంప్ కార్యాలయం వరకు సైకిల్ పై ప్రయాణం
- మోదీ, చంద్రబాబు ల పిలుపుతో నో వెహికల్ డే
- పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి నిమ్మల



విజయవాడ (ప్రశ్న న్యూస్ ) నో వెహికల్ డే సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు విజయవాడ క్యాంపు కార్యాలయం నుండి ఉండవల్లి సిఎం క్యాంపు కార్యాలయం వరకు సైకిల్ తొక్కుకుంటూ వెళ్లారు.మండుటెండలో దాదాపు 10 కి.మీ సైకిల్ తొక్కుకుంటూ సిఎం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. సిఎం చంద్రబాబు చేతుల మీదుగా పోలవరం నిర్వాసితులకు 307 కోట్ల పరిహారం, పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు సైకిల్ పై వెళ్లారాయన.పెట్రోల్, డీజిల్, విద్యుత్ వాడకాన్ని తగ్గించి, పొదుపు చేయాలని ప్రధాని మోధీ ఇచ్చిన పిలుపు మేరకు తక్షణం స్పందించిన మంత్రి నిమ్మల తన వంతు భాద్యతగా కాన్వాయ్ ని పక్కనపెట్టి సైకిల్ పై మీటింగ్ కు హాజరయ్యారు.దేశ భవిష్యత్ కోసం, భవిష్యత్ తరాల కోసం ఇంధనం పొదుపు చేయమని ప్రధాని పిలుపు ఇస్తే, వైసిపి నేతలు అవహేళనగా మాట్లాడటం భాదాకరమని నిమ్మల వ్యాఖ్యానించారు

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588